సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 13 - ఆదివారం 19 ఫిబ్రవరి, 2017 సంపుటి : 2 సంచిక 21 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 | వెల : రూ. 5.00

## సత్యదేవుడి సాక్షిగా అధికారుల ఆగడాలు

**రాజధాని ప్రతినిధి,ఎస్. మధు,అన్నవరం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యదేవుడు రోజురోజుకు దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతూ, 120 కోట్ల వార్షిక బడ్జెట్‌కు చేరువవుతున్నారు. విరాళాల ద్వారా, వ్రతం ద్వారా, అద్దెగదుల ద్వారా, షాపుల క్యాంటీన్‌ల వేలం ద్వారా కోట్లాది రూపాయలు సమకూరుతున్నాయి. అయితే అక్కడి వ్యాపారస్తుల పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తీరుతో ఈ ఏడాది నష్టపోయామని వ్యాపారస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎం సురేష్ కుమార్ రెండేళ్ల నిర్ణీత కాలానికి క్యాంటీన్‌ను రూ. 2,66,00,000 లకు దక్కించుకున్నాడు. అయితే గత ఆర్నెల్లుగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కాకర్ల నాగేశ్వరరావు ఇబ్బంది పెడుతున్నారని వాపోతున్నారు. పాట సమయంలో రూ. 5,00,000/- డిపాజిట్లు, ట్యాక్స్‌ల ద్వారా రూ.6,00,000 /- 11 నెలల సొమ్ము ముందస్తుగా అనగా కోటి రూపాయలు దేవస్థానం వద్ద జమ చేశానని, రాష్ట్ర విభజన, నోట్ల రద్దు వలన వ్యాపారం సాగలేదని, అది తెలిసికూడా అధికారులు మానసికంగా వేధిస్తున్నారని ఆయన విమర్శించారు. కార్తీకమాసం నెలరోజులు, పెళ్ళిళ్ల సీజనులో వ్యాపారాలు బాగుంటాయి. అదే సమయంలో దేవస్థానానికి బకాయిలు ఉన్నాయని ఈ.వో కాకర్ల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అధికారులు నీటి సరఫరా, కరెంట్ బంద్ చేయడం, క్యాంటిన్‌కు వెళ్లే దారి మార్గంలో అడ్డంగా వ్యానులను నిలుపడంతో వ్యాపారంలో నష్టపోయానని సురేష్ వాపోతున్నారు. ఇది నా ఒక్కడి పరిస్థితే కాదు ఇక్కడ వ్యాపారం చేస్తున్నవారందరిదీ ఇదే తంతని, ఇదే వివక్ష కొనసాగితే ఆత్మహత్య తప్పమరో మార్గం లేదని ఆయన విలపిస్తున్నారు.

### భక్తుల మనోభావాలను గౌరవించండి

అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న క్రమంలో సత్యదేవుని ఆలయం వద్ద నున్న తూర్పు రాజగోపురం ప్రశస్యమైంది. ఈ రాజగోపురం వద్ద నున్న రావి చెట్టు భక్తి భావనలకు పెట్టింది పేరు. రావి చెట్టు చుట్టూ ప్రదక్షణలు చేయడం వలన భక్తులు వారి భావనలను భగవంతునికి తెలియచేస్తారు. రావి చెట్టు వద్ద ప్రదక్షణలు చేసినప్పుడు వారు నిలబడి చెట్టుకు నమస్కరిస్తూ వుంటారు. ఈ క్రమంలోనే అక్కడ చెప్పులు స్టాండ్ ఉన్నది. భక్తులు చేసే వత్తులు దీపారాధన, భక్తిగా చేసే నమస్కారం చెప్పులు స్టాండును చూపిస్తుంది. మా నమస్కారాలు దేవుడుకా లేక చెప్పులుకా అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఆర్థికశాఖ అధికారులు , ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ యనమల కృష్ణుడు ఈ విషయంపై స్పందించి చెప్పుల స్టాండ్‌ను తొలగించి, దాని స్థానంలో యాగశాలను నిర్మించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ సెక్షన్ గుమస్తాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెప్పుల స్టాండును ఆప్రదేశం నుంచి తొలగించి భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరుతున్నారు.








## అంగరంగ వైభవంగా మహిళా పార్లమెంటేరియన్ సదస్సు





## అంత భయం ఉంటే ఎందుకు ఆహ్వానించారు ?

### ప్రభుత్వతంపై రోజా ఆగ్రహం



**విజయవాడ:** మహిళా పార్లమెంటేరియన్ల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే రోజాను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు వ్యాన్‌లో తరలిస్తుండగా సెల్ఫీ వీడియో తీసి మీడియాకు పంపారు. "రాజకీయాలకు అతీతంగా జాతీయ మహిళా సదస్సును నిర్వహిస్తున్నామంటే నిజంగా చాలా గొప్పగా నిర్వహిస్తున్నారని సదస్సుకు వచ్చాము.. కానీ మాలాంటి వారిని అరెస్ట్ చేయడం సిగ్గు చేటు" అని రోజా వ్యాఖ్యానించారు. "సీఎం చంద్రబాబు కోడలు, వెంకయ్య కుమార్తె, కేసీఆర్ కుమార్తెను పిలిపించుకుని సదస్సులో మాట్లాడించుకున్నారంటే ఇది రాజకీయమా.. మహిళా సాధికారతకోసం

- మిగతా 3 లో

విజయవాడ రైల్వే స్టేషన్‌కు సొబగులు 2లో

ప్రేమికుల రోజు 4లో

టెన్షన్.. టెన్షన్ 5లో

నేతాజీ మెచ్చిన డ్రైవర్ 8లో

▸ మైస్టోర్ అవుట్‌లెట్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం




**ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవకాశాలు**

- ప్రతి మండలానికి ఒక ఫ్రాంచైజీ స్టోర్ ఇవ్వటం ద్వారా గ్రామీణ ప్రదేశాల్లోని అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్లకు ఉపాధికల్పన
- గ్రామీణ మార్కెట్లకు మైస్టోర్ అనుసంధానం చేయడంతో చిన్నచిన్న దుకాణాలకు కూడా సరకులను సప్లై చేయవచ్చు.
- మైస్టోర్ అనేది లాజిస్టిక్ రిటైల్ స్టోర్ దీనిలో ఉండే ప్రతి వస్తువు ధర ఎం.ఆర్.పి.కంటే తక్కువగా ఉంటుంది.

▸ స్థానిక రైతుల నుంచి ప్రత్యక్షంగా వస్తువులను కొనటం



**రైతులకు సహాయం**

- స్థానికుల నుంచి కొన్న వస్తువులకు ఉత్తమ ధర ఇవ్వటం
- బోకర్లు, కమీషన్ ఎజెంట్లు బారి నుండి తప్పించి రైతుల వస్తువులకు ఉత్తమ ధరను నిర్ణయించటం
- మైస్టోర్ అనేది కార్పోరేట్ రైతుబజారు లాంటిది.

▸ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఇప్పటివరకు 1000 మంది నిరుద్యోగులైన యువతకు అవకాశం కల్పించాం. రానున్న రెండేళ్లలో దాదాపు 5000 నుండి 7000 వరకు ఉపాధి కల్పిస్తాం.



**గ్రామీణులకు ఉపాధి**

- కుటీర పరిశ్రమలను, అంతర్జాతీయ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయటం ద్వారా యువతకు పరోక్షంగా ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నాం.
- యం.ఆర్.పి. కంటే తక్కువ ధరకు ఒక్క మైస్టోర్ అవుట్‌లెట్స్‌లోనే వస్తువులు లభ్యం.




# మైస్టోర్ లక్ష్యాలు!




స్వాతంత్ర్య సమరయోధుల, తెలుగు సినిమా రచయితల కుటుంబం నుంచి వచ్చారు. యుక్త వయస్సు (19),లోనే వస్తువుల మార్కెటింగ్‌తోనే ఆయన తన ఉద్యోగం ప్రారంభించారు. వస్తువుల ఎగుమతి, దిగుమతులు, మైనింగ్‌ల్లో పది సంవత్సరముల అనుభవం ఉంది. కిసాన్ భయ్యా ప్రాజెక్టును ప్రారంభించి డిజైన్ చేసిన చౌదరి గత 5 సంవత్సరాలుగా వాటిని విజయవంతంగా నడుపుతున్నారు.

– విజయ చౌదరి, ఎం.డీ



ఎం.ఎస్ మల్టీడైమెన్షన్ ఎంటర్‌ట్రైన్‌మెంట్ కంపెనీలో 8 ఏళ్లుగా జనరల్ మెనేజరుగా పనిచేశారు. ఇది రూ. 200 కోట్ల కార్వే గ్రూప్ కంపెనీ. మార్కెటింగ్, కార్పొరేట్ కంపెనీల్లో 25 సంవత్సరాల అపార అనుభవం ఆయన సొంతం. కిసాన్ భయ్యా ప్రాజెక్టుకు ఆర్థిక సేవలందించారు.

– శ్రీనివాసరావు పోతిని, వీవీ ఇన్నోవేషన్,చైర్మన్



**నాణ్యమైన వస్తువులు**

- అత్యంత నాణ్యమైన వస్తువులు సంప్రదాయ విలువలతో కల్తీ లేని వస్తువులు లభించును.
- ఒకేచోట అన్ని సరుకులు లభించును.
- 750 నాణ్యమైన బ్రాండెడ్ వస్తువులు, 2000 వెరైటీల వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

నగదు లావాదేవీలపై సర్జికల్ స్ట్రైక్

- మైస్టోర్‌లో నగదు రహిత లావాదేవీలు మాత్రమే జరుగుతుంది.
- నగదు రహిత లావాదేవీలతో పారదర్శకత
- ప్రతి మండలంలోను ప్రథమ నగదు రహిత స్టోరులను ఏర్పాటు చేయుటం.



పర్వతనేని అనురాగ్, సీఎఫ్ఓ , వీవీ ఇన్నోవేషన్ గ్రూప్

చలసాని రాజేష్, సీఈఓ, మైస్టోర్ డిఎల్ఎఫ్‌లో ఆర్థిక 10 సంవత్సరాల అనుభావం

డా॥ యం. ప్రసాద్‌రావు, పీహెచ్‌డీ. సీఈఓ, వీవీ ఇన్నోవేషన్ గ్రూప్

# రాజధాని వార్తలు
కలం

## రాష్ట్రం రోగగ్రస్తం

రాష్ట్రంలో రోగాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, బీపీ వ్యాధులు ప్రజలపాలిటి మహమ్మారిగామారాయి. ఒకప్పుటి మసూచీ,కలరా,టీబీ, ప్లేగువ్యాధులను సైన్సు పెరిగిన తర్వాత అరికట్టినప్పటికీ ప్రస్తుతం దీర్ఘకాలిక వ్యాధులు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వం దీనిపై సరైన అవగాహన, ఆయా వ్యాధుల చికిత్సకు సరైన ఆస్పత్రులు కలిగించకపోవడమే ఇందుకు కారణం. ప్రైవేటు ఆసుపత్రులు దినదినాభివృద్ధి చెందుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులేమో సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఒప్పందం మేరకు ఒక్కసారి మాత్రమే వ్యాధికి చికిత్స అందిస్తారు. గుండె బైపాస్ ఆపరేషన్‌చేయించుకున్న తర్వాత వేరే వ్యాధి బారిన పడితే సొంత ఖర్చు పెట్టుకోవాల్సిందే... ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరకొర సౌకర్యాలతో చికిత్స జరగడం అసంభవం అని చెప్పక తప్పదు. సామాన్యప్రజలకేమో కార్పొరేట్ ఆసుపత్రులకెళ్లే స్తోమత ఉండదు. దీంతో కుటుంబాలు అనారోగ్య ఖర్చులు పెట్టుకోలేని స్థితిలో ఉంటున్నాయి. నివేదికల్లో ఆయా రాష్ట్రాలు, లేదా దేశంలో ఏదైనా ఒక ప్రాంతంలోని ప్రజలు ప్రత్యేకమైన రోగాల పాలైనప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే స్పందించి తగిన నిధులు కేటాయించడం తప్పనిసరి...అయితే ప్రచార ఆర్భాటాలే తప్ప, చిత్త శుద్ధిలేకపోవడంతో ప్రజల ఆరోగ్యాలు గాలిలో దీపాల్లాగా తయారయ్యాయి. హైదరాబాద్ నగరం ప్రపంచ మధుమేహ కేంద్రంగా మారితే, శ్రీకాకుళం,నెల్లూరు, ప్రకాశం జిల్లాలు కిడ్నీ వ్యాధులకు కేంద్రాలుగా మారాయి. పేదరిక కుటుంబాలే ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. శ్రీకాకుళంలోని ఉద్దానం ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. ఇక్కడ సినీనటుడు పవన్‌కల్యాణ్ ఒక్కసారి వచ్చి వెళ్లారు. ప్రభుత్వాన్ని నిలదీశామన్నారు. ప్రభుత్వం కూడా అరకొర సౌకర్యాలు కల్పించి కంటి తుడుపు చర్యలు చేపట్టింది. అంతకు మించి వారికి ఒరిగింది ఏమీలేదు. ఇక్కడి ప్రజలు రెండు దశాబ్దాలుగా ఈ రుగ్మతతో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు. తాగు నీటిలో సిలికా, ఫ్లోరైడు మోతాదులు ఎక్కువగా ఉండటమే దీనికి కారణంగా శాస్త్రవేత్తలు తేల్చి చెబుతున్నారు. 50 వేల మంది ఈ వ్యాధికి గురికాగా, 4,500 మంది మృతిచెందినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. అయినా రాష్ట్రప్రభుత్వం దీనిపై తగిన రీతిలో స్పందించకపోవడం విచారకరం. దీర్ఘకాలంగా మధుమేహంతో ఉన్నవారికి మరింత చేరువగా కిడ్నీవ్యాధులు ఉంటాయని డాక్టర్లు చెబుతున్నారు. అధిక ఫ్లోరైడ్ నీటిని తాగటం ద్వారా ఎముకలు క్షీణిస్తాయని చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం రాష్ట్రంలోని సమస్యలపై దృష్టి నిలిపి యుద్ధప్రాతిపదికన బాధితులను ఆదుకోవాలి. కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించే సొమ్మును ప్రభుత్వ ఆసుపత్రులకు వెచ్చించి ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం చేయాలి. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం, విదేశీసంస్థలను, కేంద్ర ప్రభుత్వ సాయాన్ని అందుకోవాలి. అప్పుడే నవ్యాంధ్ర రూపకల్పన జరుగుతుంది. అంతవరకు రోగాంధ్రగా మిగిలిపోతుంది. అభివృద్ధి పరిశ్రమల నెలకొల్పడంతోనే రాదు...ఆరోగ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలి.

## విజయవాడలో హెచ్‌సీఎల్

- రూ.500 కోట్లతో ఏర్పాటు
- 10 వేల మందికి ఉపాధి

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** ఐటీరంగంలో దిగ్గజ సంస్థ 'హెచ్‌సీఎల్' సంస్థ రాష్ట్రంలోకి రాబోతోంది. విజయవాడలో ఆ సంస్థ బీపీవో ఏర్పాటుకు దాదాపుగా రంగం సిద్ధమైంది. అదే జరిగితే రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలకు పెద్ద ఊతమిచ్చినట్లు అవుతుంది. ఇప్పటివరకూ నవ్యాంధ్రకు పెద్దపెద్ద ఐటీ కంపెనీలు రావడం లేదు. ఇప్పుడు తొలిసారి రాష్ట్రానికి ఒక పెద్ద ఐటీ కంపెనీ రావడానికి సిద్ధపడుతోంది. ఆ సంస్థ ఛైర్మన్ శివనాడార్‌తో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఇప్పటికే సంప్రదింపుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సమాచారం. దాదాపు 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే సామర్థ్యమున్న బీపీవోను ఇక్కడ స్థాపించడానికి ఆ సంస్థకు ప్రభుత్వం స్థలం కేటాయించనున్నట్లు సమాచారం. అక్కడ అత్యంత సుందరమైన భవనాన్ని నిర్మించి బీపీవోను శాశ్వతంగా ఏర్పాటు చేయనుంది. అప్పటి వరకూ గన్నవరం సమీపంలోని మేధా టవర్స్‌లో కార్యకలాపాలు నిర్వహించే అవకాశాలను పరిశీస్తున్నట్లు సమాచారం.

అమరావతిలో హెచ్‌సీఎల్ సంస్థ రూ.500 కోట్ల పెట్టుబడితో బీపీవోను స్థాపించనుంది. దీనికి సంబంధించి ప్రణాళికను కూడా సిద్ధం చేశారు. హెచ్‌సీఎల్ కంపెనీకి రాయితీలు ఇవ్వడానికి ప్రభుత్వం చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆ సంస్థ ఛైర్మన్ శివనాడార్‌ల సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని ఈ సంస్థ రాక గురించి అధి కారికంగా ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. హెచ్‌సీఎల్ సంస్థ రాకతో రాష్ట్ర ఐటీ రంగంలో ఒక కీలక అడుగు పడుతుందిని ప్రభుత్వం వర్గాలు భావిస్తున్నాయి. ఇంతపెద్ద సంస్థ రాష్ట్రంలో కాలుమోపితే, దాని మార్గంలో మరిన్ని పెద్ద ఐటీ సంస్థలు వచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం అధికారులు దిగ్గజ ఐటీ సంస్థలు మైక్రోసాఫ్ట్, గూగుల్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ తదితర సంస్థలతో చర్చలు జరుపుతున్నారు.

## ఎవరి కోసం ఈ సదస్సు?

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర శాసనసభ స్పీకర్ డా॥ కోడెల శివప్రసాదరావు ప్రతిష్టాత్మంగా నిర్వహించనున్న జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సులో మహిళా సమస్యలపై పోరాడే సంఘాలకు ప్రాతినిథ్యం ఇవ్వకపోకపోవడాన్ని మహిళా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా గర్హించింది. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో మహిళా పార్లమెంట్ సభ్యులతో పాటు కార్పొరేట్ మహిళా ప్రతినిధులను ఆహ్వానిస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్పీకర్‌కు దేశంలో మహిళా సమస్యలపైన, హక్కుల కోసం పోరాడే జాతీయ మహిళా సంఘాల నేతలు గుర్తుకు రాలేదా అంటూ సమావేశం ప్రశ్నించింది. మహిళా బిల్లు, సాధికారత కోసం దాదాపు రెండు దశాబ్దాలుగా మహిళా సంఘాలు పోరాటం ఎవరి సాధికారత కోసం ఇక్కడ సమావేశమవుతున్నారంటూ సమావేశం ఘాటుగా స్పందించింది. ఈ ప్రశ్నలన్నింటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు సమాధానం చెప్పాలని ప్రశ్నించింది. "మహిళా సాధికారత-సవాళ్లు" అనే అంశంపై విజయవాడ ఎంబీవీకే హాలులో మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఐద్వా కార్యదర్శి డీ రమాదేవి

### మహిళా సంఘాల ఆక్రోషం

మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, విద్యాసంస్థల్లో, ఉద్యోగాలు చేసే ప్రదేశాల్లో లైంగిక, మానసిక వేధింపులకు గురవుతున్నారని, నిత్యం మహిళలపై అత్యాచారాలు, హత్యాలు గృహ హింసలు జరుగుతున్నా పట్టించుకోని ఈ ప్రభుత్వాలు, పార్లమెంట్ సభ్యులు ఈ సదస్సులో ఎవరి గురించి మాట్లాడుతారు, ఏమని తీర్మానాలు చేస్తారో చెప్పాలన్నారు. ప్రజా ప్రతినిధులు, వారి కుమారులు, బంధువులు మహిళల పట్ల ఎంత చులకనభావంతో మాట్లాడుతున్నదీ, వేధింపులకు గురి చేస్తున్నారో వివరించారు. ఈ సదస్సు నిర్వహించే స్పీకరే మహిళలు ఇంటికి పరిమితమైతే ఎలాంటి సమస్యలుండవని బహిరంగంగా వ్యాఖ్యానించారని, ఇలాంటి ప్రజాప్రతినిధి, స్పీకర్ ఈ సదస్సుకు నాయకత్వం వహించడం సిగ్గుచేటన్నారు.

మహిళా సమస్యపై స్పీకర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని, మహిళా బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదింపజేయాలని, మహిళలపై వేధింపుల నిరోధానికి చట్టాలు కఠినంగా అమలు చేయాలని సమావేశం తీర్మానం చేసింది.

## వసతి గృహాల పరిశీలన

**రాజధాని ప్రతినిధి,అన్నంరెడ్డి సుబ్బారావు, కొయ్యలగూడెం :** ప్రతి మండలంలోను ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో వాటి నిర్వహణ తీరును, అక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి, సదుపాయాలు ఇతర మౌలిక సదుపాయాలు ఉన్న పరిస్థితులపై టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రతి జిల్లా అధ్యక్షుడు పరిశీలించి తనకు సమగ్ర నివేదిక అందచేయవలసినదిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆదేశించారని పశ్చిమగోదావరి జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు మద్దిపాటి ధర్మేంద్ర తెలిపారు. ప్రతినెలా 1 నుంచి 10 వ తేదీ లోపు వీలైన వసతి గృలను సందర్శించి, అక్కడ ఉంటున్న విద్యార్థులు, విద్యార్థినులు, వసతి గృహాల అధికారులతో మాట్లాడి, ఒక రాత్రి ఒక వసతి గృహంలోని వారితో పాటు నిద్రించి సమస్యలు పరిశీలించి, తెలుసుకోవాలని లోకేష్ ఇచ్చిన సూచనల మేరకు తాను ఈ నెల 1 నుంచి వివిధ మండలాల్లో పర్యటించి, అక్కడి వసతిగృహాలను సందర్శించి నిద్రచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కొయ్యలగూడెంలోని బి.సి. బాలురు వసతి గృహాన్ని ఆయన సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం, కూరలు, పౌష్టికాహారం గురించి, విద్యా బోధన గురించి, వసతి ఆవరణలో ఉన్న మౌలిక సదుపాయాలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన విషయాలు వసతి గృహం అధికారి తెలిపిన వివరాలు, సమస్యలను నిర్ణీత ఫార్మెట్‌తో ఆయన నమోదు చేసుకున్నారు.ప్రతి నెలా పదో తేదీ తర్వాత లోకేష్‌తో రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్ తో జరిగే సమావేశంలో జాతీయ సేకరించిన వివరాలను లోకేష్‌తో నివేధించటం జరుగుతుందని ధర్మేంద్ర తెలిపారు. వసతి గృహాలలో సమస్యలు, మౌలిక సదుపాయాల కొరతను గురించి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి, అక్కడి పరిస్థితులను మెరుగుపరచటానికి వీలుగా టి.ఎన్.ఎస్.ఎఫ్ లోకేష్ నాయకత్వంలో కృషి చేస్తోందని ఆయన చెప్పారు.



ఐఎస్ జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా
కొయ్యలగూడెం తహశీల్దారు ఆకుల కృష్ణజ్యోతి స్వామిని అభిషేకం చేసి, పూజలు చేస్తున్న దృశ్యం

## విజయవాడ రైల్వే స్టేషన్‌కు సొబగులు

అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి



**విజయవాడ :** రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారుతున్నాయి. దేశంలో మొత్తం 8000 రైల్వే స్టేషన్లుండగా, ముందుగా 400 స్టేషన్లను అభివృద్ధి (రీడెవలప్‌మెంట్) చేయాలని రైల్వే నిర్ణయించింది. దేశవ్యాప్తంగా తొలిదశలో 23 రైల్వేస్టేషన్ల అభివృద్ధికి రైల్వేమంత్రి సురేష్‌ప్రభు శ్రీకారం చుట్టారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో విజయవాడ, సికింద్రాబాద్ స్టేషన్లున్నాయి. ప్రకటించిన టెండరు విధానం..రీడెవలప్‌మెంట్ కార్యక్రమ వివరాలను విలేకరుల సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ ఏకేగుప్తా, ముఖ్యప్రజా సంబంధాలాధి కారి ఉమాశంకర్ కుమార్‌తో కలిసి ద.మ.రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ వివరించారు. 400 స్టేషన్ల అభివృద్ధిని రూ.లక్ష కోట్లతో రైల్వే చేపడుతోందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల నిమిత్తం విజయవాడకు రూ.194 కోట్లు వెచ్చిస్తున్నట్టు చెప్పారు. పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో చేపడుతున్న పనులను దక్కించుకున్న సంస్థకు 45 సంవత్సరాల లీజు ఉంటుందన్నారు. స్విస్ ఛాలెంజ్ పద్ధతికి మార్పులు చేసి నాణ్యత, ఖర్చును పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా... రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకునేలా పనులు చేపట్టాలన్నారు. మే 24 వరకూ టెండర్లు ఆహ్వానిస్తామన్నారు. తర్వాత ఆర్నెల్లలో సంస్థల స్థాయిని బట్టి ఖరారు చేస్తామన్నారు. తదుపరి దశలో 100 స్టేషన్ల అభివృద్ధికి రైల్వే చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో దక్షిణ మధ్యరైల్వేలోని ఏ1,ఎ విభాగం స్టేషన్లు 36 ఉన్నాయని వినోద్‌కుమార్ యాదవ్ చెప్పారు. స్టేషన్ రీ డెవలప్‌మెంట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో స్టేషన్లు. విజయవాడ డివిజన్ పరిధిలో విజయవాడ, అనకాపల్లి, భీమవరం టౌన్, చీరాల, ఏలూరు, గూడూరు, కాకినాడ టౌన్, నెలూర్లు, ఒంగోలు, రాజమండ్రి, తెనాలి, సామర్లకోట, తుని, తాడేపల్లి గూడెం, గుంతకల్ పరిధిలో గుంతకల్, తిరుపతి, అనంతపూర్, కడప, రేణిగుంట స్టేషన్లు, గుంటూరు పరిధిలో గుంటూరు జంక్షన్, హైదరాబాద్ పరిధిలోని కర్నూలు టౌన్.

## నా వ్యాఖ్య బాధ కలిగిస్తే క్షమించండి: కోడెల



**రాజధాని ప్రతినిధి- అమరావతి :** మహిళా లోకానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు క్షమాపణలు చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితమైతే వేధింపులుండవన్న తన వ్యాఖ్య ఎవరికైనా బాధ కలిగించి ఉంటే క్షమించాలన్నారు.'ఒక వాహనం కొని షెడ్‌లో ఉచింతే ప్రమాదాలు జరగవు. అదే వాహనాన్ని బయటకు తీసుకెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. మహిళల పరిస్థితి కూడా అంతే..వారు వంటింటికే పరిమితమైతే వేధింపులుండవు..' అని కోడెల విజయవాడ 'మీట్ ది ప్రెస్'లో వ్యాఖ్యానించడం దుమారం రేపింది. 'మహిళా సాధికారత-సవాళ్లు' పేరిట విజయవాడలోని ఎంబీభవన్‌లో మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం స్పీకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. సమావేశానికి హాజరైన మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య తదితరులు ఈ వ్యవహారం సహా రౌండ్‌టెబుల్‌లో ప్రస్తావనకొచ్చిన అంశాల్ని వెంటనే స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కంగుతిన్న స్పీకర్ కోడెల మహిళా ప్రతినిధి వర్గంతో చర్చించేందుకు రాత్రి ఏడుగంటల ప్రాంతంలో ఆహ్వానించారు. ఈ మేరకు వెళ్లిన మహిళా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు భేటీ అయ్యారు. రౌండ్ టెబుల్ సమావేశ తీర్మానాల్ని వినతిపత్రంలో అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ప్రతినిధులు స్పీకర్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. స్పందించిన కోడెల..తానలా అనలేదని, ఎవరైనా అలా అర్థం చేసుకుని బాధపడి ఉంటే సారీ అని అన్నట్టు మహిళాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు చెప్పారు.

## విజయవాడలో విజిలెన్స్ ప్రధాన కార్యాలయం

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగ ప్రధాన కార్యాలయం విజయవాడకు తరలింది. పండిట్ నెహ్రూ బస్టాండులోని రెండు అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని విజిలెన్స్ డీజీ ఏ ఆర్ అనూరాధ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఐజీ కె.వి.వి.గోపాలరావు, ప్రాంతీయ, నిఘా పర్యవేక్షణాధికారి ఎం. రవీంద్రనాథ్ బాబులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కష్టాలకు చెక్ చెప్పండి

సీఎం ఆదేశం



**రాజధాని ప్రతినిధి- అమరావతి :** వచ్చే వేసవిలో రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అవసరమైతే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేకంగా నిధులు, విడుదల చేస్తామని చెప్పారు. తాగునీటి ఇబ్బందులకు ఆస్కారమున్న 61 మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో పట్టణాభివృద్ధి, పురపాలక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. తాగునీటి అందించేందుకు అమృత్ ప్రాజెక్టు కింద చిలకలూరిపేట, మదనపల్లి, కర్నూలు, శ్రీకాకుళం, తిరుపతిలో రూ.200.51 కోట్లు, మచిలీపట్నం, తాడేపల్లి గూడెం, గుంటూరు, రాజమహేంద్రవరం, గుడివాడ, ఒంగోలు, ఏలూరు, ధర్మవరం, గుంతకల్, నంధ్యాలలో రూ.171.81 కోట్లు విజయనగరం, తెనాలి, జీవీఎంసీ, కాకినాడ, నర్సరావుపేట, కడప, ఆధోని,భీమవరంలో రూ.325.24 కోట్లు, చిత్తూరు రూ.2.88 కోట్లు, విజయవాడలో రూ.87.43 కోట్లు ఖర్చు చేస్తున్నామని అధికారులు వివరించారు. మొత్తం మీద 25 పట్టణాలకు గాను రూ.787.87 కోట్లు వ్యయం కానున్నట్లు చెప్పారు. అలాగే పిఠాపురం, రామచంద్రాపురం, విజయనగరం, కాకినాడ, మార్కాపురం, బద్వేలు, గుంటూరు, అనంతపురం, నెల్లూరుకు అదనంగా తాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టులు ఈ వేసవి నాటికి పూర్తి కానున్నాయని తెలిపారు. వచ్చే రెండేళ్ళలో వివిధ పట్టణాలు, నగరాల్లో లక్షా 20వేల ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. పట్టణాల సుందరీకరణకు రూ.243.27 కోట్లతో ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ చేపట్టిన పనులు చురుగ్గా సాగుతున్నాయని అధికారులు వివరించారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్ చంద్ర, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి వలవన్, పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమీషన్‌నర్‌లు రామాంజనేయులు, కన్నబాబు తదితరులు పాల్గన్నారు.

## మైనారిటీ, దళితులపై వివక్ష

- దేశంలో పరిస్థితిపై అమెరికా స్వతంత్ర సంస్థ నివేదిక
- 2014 తర్వాత అసహనం పెరిగిందని వ్యాఖ్య

**వాషింగ్టన్ :** భారతదేశంలో మైనారిటీలు, దళితులు తీవ్రమైన వివక్షకు గురవుతున్నారని అమెరికాకు చెందిన అంతర్జాతీయ మత స్వాతంత్ర కమిషన్ (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) అనే స్వతంత్ర సంస్థ తన నివేదికలో పేర్కొంది. 2014 తర్వాత అసహనం, దాడులు ఎక్కువయ్యాయని. వివక్షతోపాటుగా సంఘ బహిష్కారం, బలవంతపు మతమార్పిడులు పెరిగిపోయాయని నివేధించింది.

భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల చర్చ సందర్భంగా మానవహక్కుల ఉల్లంఘన అంశాన్ని లేవనెత్తాలని అమెరికాల ప్రభుత్వాన్ని కోరింది. 'కాంగ్రెస్, బీజేపీ పాలనల్లో మైనారిటీలు, దళితులపై దాడులు సాధారణమయ్యాయి. అసహనం పెరిగిపోయింది. చట్టాల్లో లొసుగులు, అసమర్థ న్యాయ వ్యవస్థ కారణంగా మత స్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. 2014 నుంచి సమాజ బహిష్కరణలు, దాడులు, బలవంతపు మతమార్పిడులు పెరిగిపోయాయి' అని నివేదించింది. ఇంగ్లాడ్‌లోని ఓ ఇస్లాం రచయిత ఇక్తిదాత్ కరామత్ చీమా రాసిన 'భారత్‌లో మైనారిటీలు ఎదుర్కొంటున్న రాజ్యాంగ, నాయ్యపరమైన సమస్యలు' పుస్తకంలోని పలు అంశాలను నివేదికలో పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్యం దేశంలోని ప్రతి ఒక్కరికి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమానత్వాన్ని కల్పిస్తుందని కానీ దీని ఆచరణ మాత్రం జరగటం లేదని యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ చీఫ్ థామస్ రెస్సీ తెలిపారు. కేంద్ర, రాష్ట్రాలు ఈ విషయాలలో ఆలసత్వంతో వ్యవహరిస్తున్నాయన్నారు. భారత్‌లోని హిందూ సంఘాలకు ఆర్థిక సాయం అందిస్తున్న సంస్థలపై అమెరికాలో నిషేదం విధించాలన్నారు. దళితుల, మైనారిటీల హక్కులను కాపాడటంలో చట్టాన్ని అంతర్జాతీయ మానవహక్కుల ప్రమాణాలకు అనుగుణంగా కఠినంగా అమలుచేయాలన్నారు.

## గవర్నర్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు

పరమానంద్ పాండే



**రాజధాని ప్రతినిధి-న్యూఢిల్లీ :** తమిళనాడు గవర్నర్ సి. విద్యాసాగర్ రావు భారత రాజ్యాంగ ఉల్లంఘన పాల్పడుతున్నారని సుప్రీంకోర్టు న్యాయవ్యాది పరమానంద్ పాండే విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత అపోలో ఆసుపత్రిలో చేరినప్పుడు గవర్నర్ ఆమె ఆరోగ్య సంరక్షణా బాధ్యతలు నిర్వహిస్తే బావుండేదని, అయితే ఆసుపత్రి యాజమాన్య దయాదాక్షిణ్యాలకు ఆమెను ఒదిలివేయడం దురదృష్టకరమన్నారు. ఈ పరిస్థితుల్లో బంధువులను, రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులకు కూడా జయలలితను సందర్శించనీయకపోవడం శోచనీయమన్నారు. కేంద్రమంత్రులు వెంకయ్యనాయుడు, జైట్లీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, అంత్యంత విధేయుడైన పన్నీర్ సెల్వాలను కూడా ఆమెను చూడనీయకపోవడాన్ని గవర్నర్ అడ్డుకోవల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిగా పన్నీర్ సెల్వం రాజీనామా చేయడం వ్యక్తిగత లేదా రాజకీయ ఒత్తిడులా అన్నది కూడా గవర్నర్ పరిశీలించక పోవడం సరికాదని, మరో ముఖ్యతప్పు శశికళను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించకపోవటమని, శాసనసభాపక్ష నాయికగా ఎన్నికైన శశికళను గుర్తించక పోవటం రాజ్యాంగ వ్యతిరేకమని పాండే విమర్శించారు. ముఖ్యమంత్రి ఎంపికలో గవర్నర్‌కు ఎలాంటి పాత్ర ఉండరాదని, సాధారణంగా మెజారిటీతో ఎన్నుకోబడిన వారినే ప్రభుత్వం ఏర్పాటు చేయించటం గవర్నర్ బాధ్యతన్నారు. ఒక వేళ పన్నీర్ రాజీనామా గవర్నర్ ఆమోదించినందువల్ల మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగాలంటే మెజారిటీ సభ్యులచే ఎన్నుకోబడాలన్నారు. కాగా, మెజారిటీ ఉన్న శశికళను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయకపోవటం గవర్నర్ రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని పాండే అన్నారు. ముఖ్యమంత్రిగా శశికళను ప్రమాణం చేయించి మూడు రోజులలో మెజారిటీ నిరూపించుకునే అవకాశం ఇవ్వడం గవర్నర్‌కున్న ఉత్తమ అవకాశమన్నారు. ఒకవేళ ఆమె మెజారిటీ నిరూపించుకోలేని పక్షంలో రాష్ట్రపతి పాలన విధించడం, లేదా పన్నీర్ సెల్వాన్ని మెజారిటీ నిరూపణకోసం ఎమ్మెల్యేల జాబితాను పరిశీలనకు

## అవకాశాలను సద్వినియోగం చేసుకోండి





**రాజధాని ప్రతినిధి, తుళ్లూరు :**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాజధానిలో అనేక మల్టీనేషనల్ కంపెనీలు ప్రారంభం అవుతున్నాయని ఈ నేపథ్యంలో స్థానిక యువతీయువకులు అవకాశా లను అందిపుచ్చుకునేందుకు తుళ్లూరులోని బాల ఏసు క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో నిరుద్యోగ యువ తులకు శిక్షణ నిస్తున్నామని చర్చిఫాదర్ పసల. ఫ్రాన్సీస్ తెలిపారు. కుట్టుమిషన్లను ఏర్పాటు చేసి గృహిణులకు, నిరోద్యోగ యువతులకు శిక్షణనిస్తున్నామని పాఠశాల అనంతరం స్థానిక విద్యార్థులకు ట్యూషన్లు నిర్వహిస్తున్నామని అందుకోసం ప్రత్యేకంగా ఒక టీచర్‌ను

### ఫాదర్ ఫ్రాన్సిస్

నియమించామన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు కంప్యూటర్‌లో వృత్తి నైపుణ్య శిక్షలను అందిస్తున్నామన్నారు. ఆసక్తిగల యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎకరాకు నలుగురు కూలీలు కావాల్సి వచ్చేదని ప్రస్తుతం ప్రభుత్వ భూసమీకరణతో పొలాల్లో పంటలు లేకపోవడంతో నిరుద్యోగ గృహిణులకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టామని, డ్వాక్రామహిళలకు కూడా తమవంతు సహాయం అందచేస్తున్నామని రాజధాని ప్రతినిధికి వివరించారు. కుట్టు శిక్షణ ఈనెల 15కు ముగుస్తుందని, శిక్షణలో భాగంగా విద్యార్థులకు కావాల్సిన డ్రాయింగ్ బుక్, స్కేలు, టేపు, కత్తెర, ఫెవికాల్, దారం, బాబిన్, సూదులు, కుట్టుటానికి సైన్‌క్లాత్ అందచేశామన్నారు. గుంటూరు ఆర్చి బిషప్ చిన్నాబత్తుని భాగ్యయ్య 15 తారీఖున అర్హులైనవారికి సర్టిఫికేట్లతో పాటు మిషన్లను అందచేస్తారన్నారు. భక్తులు ప్రశాంతంగా ప్రార్థనలు చేసుకునేం దుకు అనుగుణంగా ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చర్చి ఫాదర్ ఆదూరి శౌరి తెలిపారు. తపస్సుకాలంలో క్రీస్తు అనుభవించిన కష్టాలను తెలిపే 14 స్థలాలను నిర్మించామని వీటిని బిషప్ ప్రారంభిస్తారన్నారు.

# తొలి మహిళా మంత్రిగా చరిత్ర సృష్టించిన మాసుమా బేగం

ఆమె



జాతీయోద్యమంలో భాగస్వాములవటంతో పాటు స్వతంత్ర భారత ప్రభుత్వంలో కూడా అదృష్టవంతుల్లో ఒకరు మాసుమా బేగం.ఆంధ్రప్రదేశ్ తొలి మంత్రి వర్గంలో మహిళా మంత్రి, మొత్తం దేశంలోనే మంత్రి పదవిని నిర్వహించిన తొలి ముస్లిం మహిళ మాసుమా బేగం 1902లో ప్రస్తుత తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో జన్మించారు. తల్లి పేరు తయ్యిబా బేగం తల్లి మంచి విద్యావంతురాలు. అమె భారత దేశంలోనే తొలి ముస్లిం పట్టభద్రురాలు. తండ్రి పేరు ఖదీవ్ జంగ్. తాత సయ్యద్ హుస్సేన్ బిల్ గ్రామి.ఆచార, సంప్రదాయ కుటుంబంలో పుట్టిన మాసుమా బేగం, ఆమె చెల్లెల్లు హైదరాబాద్ లోని మహబూబియా బాలికల పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. ఆమె తండ్రి వైద్యశాఖలో ఉప డైరక్టరుగా పనిచేశారు. ఆమె సోదరుడు అలీ యావర్ జంగ్ హైదరాబాదులో విద్యామంత్రిగా వుండి, తరువాత ఈజిప్టు, యగోస్లోవియాలలో భారతరాయబారి పదవి నిర్వహించారు. ఆమె సన్నిహిత బంధువులంతా ఉన్నత విద్యావంతులుగాని ఉన్నత పదవులు నిర్వహించినవారు గాని కావటంతో పరిపాలనా దక్షత ఆమెకు ఉగ్గుపాలతో పెట్టినట్లయ్యింది

1922లో ఆక్స్‌ఫర్ట్ విశ్వవిద్యాలయంలో చదివిన సమీప బంధువు హుసైన్ అలీ ఖాన్‌ను మాసుమా బేగం వివాహం చేసుకున్నారు. ఆరువాత కాలంలో ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం అధిపతిగా పనిచేశారు. ఆయన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు లాంటి ప్రముఖులకు ౦౦౦గురువు.తల్లితండ్రులు , భర్తకూడా మంచి పండితుడు కావటంతో మాసుమా బేగం విద్యావ్యాప్తి పట్ల దృష్టిసారించారు. మహిళల్లో చైతన్యాన్ని చదువు ద్వారా సాధించవచ్చని ఆమె ఆ రంగాన్ని ఎంచుకున్నారు.

స్వతంత్ర భారతదేశం అవతరించాక 1952లో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మాసుమా బేగంను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆమె షాలిబండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగారు. ప్రముఖ కవి, కమ్యూనిస్టు పార్టీనాయకుడు, కార్మికనేత మగ్దూం మెహిద్దీన్ ఆమె ప్రత్యర్థి, ఆయన పీపుల్స్ డెమాక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికలలో ఏడు వందల 74 ఓట్ల ఆధిక్యతతో మాసుమా బేగం విజయం సాధించారు.

ఆ తరువాత 1957లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమె పోటీ చేసి గెలిచారు. ఈ సారి ఫత్తర్‌ఘట్టీ అసెంబ్లీ నుండి ప్రముఖ కమ్యూనిస్టునాయకుడు నాయకుడు అక్తర్ హుస్సేన్ ను 513 ఓట్ల ఆధిక్యతతో పరాజితుల్ని చేశారు. ఈ ఎన్నికల సందర్భంగా ఆమె నిర్వహించిన ప్రచారం తీరు కూడా ప్రజలను బాగా ఆకట్టుకుంది. ప్రత్యర్థులు ప్రచారానికి జనంలోకి వచ్చేలోగా ఆమె తన ప్రచారాన్ని ముగించటం విశేషం. ప్రముఖ కాంగ్రెస్ నేత దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమం, ముస్లిం ఎండోమెంట్స్ శాఖా మంత్రి పదవి ఆమెకు లభించింది ఈ పదవిలో 1960 నుండి 1962 వరకు కొనసాగి, ఆంధ్రప్రదేశ్ తొలి మంత్రి వర్గంలో తొలి మహిళా మంత్రిగా, తొలి ముస్లిం మంత్రిగా, మొత్తం భారత దేశంలోనే మంత్రిపదవిని నిర్వహించిన తొలి ముస్లిం మహిళగా మాసుమా బేగం చరిత్ర సృష్టించారు. మంచి వక్త, కార్యదక్షురాలుగా ఖ్యాతిగాంచిన మాసుమా బేగం అఖిల భారత మహిళా సంస్థ నేతగా 1957లో కొలంబో, అఖిల భారత మహిళా సంస్థ ప్రతినిధి మండలి డిప్యూటీ నాయకురాలిగా 1959లో రష్యా, ఐక్యరాజ్యసమితి సమావేశాలకు జెనివా వెళ్ళి వచ్చారు. ఆ తరువాత యుగస్లోవియా, ఇండోనేషియాలలో పర్యటించారు. ఈ మేరకు అటు రాజకీయ రంగాన , సేవా, సాహిత్య రంగాల్లో అగ్రగామిఅన్పించుకున్న మాసుమా బేగం 19990లో కన్నుమూశారు.

**- సయ్యద్ నశీర్ అహమ్మద్**

**( 94402 41727)**

# కాలుష్యకోరల్లో 'గంగా'



- కాలుష్య కారక పరిశ్రమలు మూసివేయాలి
- గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశం

**న్యూఢిల్లీ :** మోడీ రెండున్నర సంవత్సరాల పాలనా కాలంలో పలుమార్లు గంగానది కాలుష్యంపై ప్రస్తావించారు. అయితే ఇంతవరకూ ఒక్క చుక్కనీరు కూడా శుభ్రపడలేదని నిర్ధారణ జరిగింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్వయంగా ఈ అంశాన్ని ప్రకటించింది. గంగ ప్రక్షాళన కోసం ప్రభుత్వ ఏజెన్సీలు ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ట్రిబ్యునల్ తీవ్రంగా మందలించింది. ప్రజా ధనాన్ని గంగ ప్రక్షాళన పేరుతో వృథా చేస్తున్నారని ట్రిబ్యునల్ ఆగ్రహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నమామి గంగా ప్రాజెక్టును చేపడుతున్నట్టు ప్రకటించారు. అయితే ప్రభుత్వ ఏజెన్సీలు మాత్రం ప్రాజెక్టు పనిని చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారు. అయితే ప్రాజెక్టుకు సంబంధించి ఇటు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఆడుతున్న నాటకాన్ని అనుమతించబోమని ట్రిబ్యునల్ తెలిపింది. నాయ్యమూర్తి స్వతంత్ర కుమార్ అధ్యక్షతన గల గ్రీన్ ట్రిబ్యునల్ ధర్మాసనం, గంగ ప్రక్షాళన కోసం తక్షణం చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఏజెన్సీలను కోరింది. ప్రధాని ప్రకటించిన లక్ష్యాలకనుగుణంగా దీన్ని జాతీయ ప్రాజెక్టుగా పూర్తి చేయాలని ట్రిబ్యునల్ కోరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) తదితర ప్రభుత్వం ఏజెన్సీలు తమకు అప్పగించిన పనిని చేపట్టడం లేదని ట్రిబ్యునల్ తప్పుపట్టింది. ప్రాజెక్టు అమలుకు సంబంధించిన అంశాన్ని ట్రిబ్యునల్ విచారణ చేపట్టింది. మీకు అప్పగించిన పనిని పూర్తి చేసినట్లయితే మీరు కోర్టు హాజరు కావలసి పని ఉండేదు. కాదు కాదా అని అధికారులను ఉద్దేశించి న్యాయమూర్తి స్వతంత్ర కుమార్ వ్యాఖానించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మీరు ఇంతవరకు ఏమీ పనిచేయలేదు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. గంగానదిని ప్రక్షాళన చేస్తామని ప్రతివాళ్లు చెబుతున్నారు. అయితే ఇంతవరకు ఒక్క చుక్క నీరు కూడా శుభ్రపడలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. నమామి గంగ ప్రాజెక్టును ఎలా అమలు చేస్తారో చెప్పండి. ఇది జాతీయ ప్రాజెక్టు అయినందున శ్రద్ధ వహించారు. ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుగా రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గంగానది తీరం వెంట అమ్రోహ, బిజనూర్ జిల్లాల్లో 14 పరిశ్రమలు ఉన్నాయి. ఇవి గంగానది కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఈ పరిశ్రమ లను మూసివేయవలసిందిగా ట్రిబ్యునల్ గతంలోనే ఆదేశించింది. ఇంతవరకు ఎందుకు మూసివేయ లేదని తాజాగా తప్పు పట్టింది. నదిలోకి కాలుష్యం కారకాలను విడుదల చేయడం లేదని ప్రతి ఒక్కరు చెబుతున్నారు. అయితే నది కాలుష్యం అవుతూనే ఉంది. 'మీ సమాధానాలను నాలుగో రోజులులోగా కోర్టుకు సమర్పించడం లేదా మీ పరిశ్రమలన్నిం టినీ నేనే మూసివేయిస్తాను... కట్టుకథలు చెప్పడం మానేయండి.. జరగన్న పరిణామాలకు సిద్ధంగా ఉండండి.' అంటూ న్యాయ మూర్తి స్వతంత్రకుమార్ పారిశ్రామికవేత్తలను తీవ్రంగా హెచ్చరించారు.

## నూర్‌బాషా వర్గీయులు రాజకీయశక్తిగా ఎదగాలి



**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** నూర్‌బాషా సంఘీయులు సంఘటిత శక్తితో ఒకే తాటిపై నిలచి రాజకీయ శక్తిగా ఎదగాలని నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. నాగుల్‌మీరా అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన రాష్ట్ర నూర్‌బాషా సంఘీయుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా నూర్‌బాషా సంఘీయులు వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 25 లక్షల మంది నూర్‌బాషా జనాభాకు కంటి తుడుపుగా ఫెడరేషన్ ఏర్పాటు చేసి కేవలం రూ.2 కోట్లు కేటాయించారన్నారు. ఫెడరేషన్‌కు చైర్మన్ నియమించి తక్షణమే రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పీర్ మహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్దానం మేరకు రాజకీయ పదవులలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబర్, ట్రెజరర్ బాబురావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## అంత భయం ఉంటే ఎందుకు ఆహ్వానించారు ?

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతున్నారా అనే విషయం ఇప్పటికే ప్రజలకు అర్థమై ఉంటుందన్నారు". "ఇంట్లో కూతురికి పట్టంగడుతూ ఏపీ శాసన స్పీకర్ ..కోడల్ని రాక్షసంగా చూసి ఇంట్లోకి అడుగుపెట్టనీయకుండా ఎలా రాక్షసంగా చూశారో మనందరమూ చూశామని" రోజా చెప్పుకొచ్చారు. సదస్సుకు రమ్మని ఆహ్వానం పంపి తీరా హాజరయ్యే సమయానికి ఎయిర్‌పోర్టు నుంచి గెస్ట్ రూమ్‌కు తీసుకెళ్తామని చెప్పి వెనుకదారిగుండా తీసుకెళ్తున్నారంటే స్టేషన్‌కు తరలిస్తున్నారని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. "అసలు సదస్సు రమ్మనటం ఎందుకు? అరెస్ట్ చేయించటం ఎందుకు? అంత భయముంటే సదస్సుకు ఎందుకురమ్మన్నారు? వద్దని చెప్పాల్సింద"ని సర్కార్ తీరుపై రోజా మండిపడ్డారు. రూ.13 కోట్లు అసెంబ్లీ డబ్బు వెచ్చించి సదస్సుకు వచ్చిన వారికి ఫ్లైట్ టికెట్లు, హెూటళ్లకు దుబారా ఖర్చు చేస్తున్నారంటూ ఆమె చెప్పుకొచ్చారు. రంగురంగుల అమరావతిని చూపించి వారితో పొగిడించుకోవడానికి సదస్సు ఏర్పాటు చేశారంటూ ఆమె వ్యాఖ్యానించారు. సదస్సు నిర్వహించాం అని నాలుగైదు ఏళ్లు డబ్బాకొట్టుకునేందుకు ఏర్పాటు చేశారా అంటూ రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హజ్ యాత్రకు ఆన్‌లైన్‌లో 3వేల దరఖాస్తులు

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** హజ్ యాత్రకు రాష్ట్రం నుంచి ఆన్‌లైన్‌లో 3040 మంది దరఖాస్తులు చేస్తుకున్నారని రాష్ట్ర హజ్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఏ,బీ రిజర్వు కేటగిరిల్లో 198 మంది నేరుగా హజ్ యాత్ర చేయడానికి ఎంపికయ్యారు. సాధారణ కేటగిరి నుంచి గడువు ముగిసే సరికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తుకున్నవారి సంఖ్య 3040కు చేరిందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యాక ఎంతమంది దరఖాస్తు చేసుకున్నది తెలుపుతామని ఆ సంస్థ వివరించింది.

**హజ్ ఉమ్రాలకు ముందు చేయవలసిన పనులు**

హజ్ యాత్ర ఎన్నో శారీరక, మానసిక ఇబ్బందులతో కూడుకున్న ప్రయాణం. అందుకు చాలా సహనం, ఓపిక అవసరం. ప్రతి రోజు కనీసం ఓ గంట సేపు త్వరత్వరగా నడవడం అలవాటు చేసుకోండి. మీ నమాజ్ చక్కదిద్దుకోండి. నమాజ్‌లో, హజ్‌లో పఠించవలసిన దువాలను కంఠస్తం చేసుకోండి. మెడికల్ చెకప్ చేయించుకొని అవసరమైన మందులు క్రమం తప్పకుండా వాడండి. లిఫ్ట్, ఎస్కలేటర్ ఉపయోగించడం తెలుసుకోవాలి. మీరు రోజు తినే ఆహారం కాకుండా సౌదీలో తినడానికి మీరు ప్లాన్ చేసుకున్న ఆహారాన్ని ఇప్పట్టి నుంచే అలవాటుచేసుకోండి. హజ్ క్యాంప్‌లకు వెళ్ళి మీ అనుమానాలన్నీ తీర్చుకొని ఫిట్‌గా వుండండి. తీసుకువెళ్ళాల్సి అవసరమైన బట్టలు, వంటసామాగ్రి తదితర వస్తువుల జాబితా సిద్ధం చేసుకోండి. హజ్ చేయదలచిన వ్యక్తి ఇతరుల డబ్బును ఆశించకూడదు. డబ్బు ఇతరుల నుంచి తీసుకొని హజ్ చేయరాదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. తనకున్న సొంత డబ్బుతోనే హజ్ యాత్ర చేయాలి. ఉన్నంతలోనే సర్దుకునేవానికి అల్లాహ్ తోడ్పడతాడు. పరుల డబ్బు ఆశించని వ్యక్తికి ధనభాగ్యం, దైవం నుంచి శుభం కలుగుతుంది. అలా కాకుండా ప్రజల వద్ద డబ్బు అడిగేవాడు ప్రళయ దినాన అతని ముఖంపై మాంసం కండ లేకుండా భయంకరంగా ప్రత్యక్షం అవుతాడు. హజ్, ఉమ్రా నిర్వహించుటకు తన హలాల్ సంపాదన మాత్రమే ఉపయోగించాలి. దైవప్రవక్త తెలిపారు. హలాల్ సంపాదనతో మానవుడు హజ్ కొరకు బయలు దేరినప్పుడు లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్ అని హజ్ యాత్రికుడు పలికినప్పుడు ఆకాశం నుంచి జవాబుగా ఈ అరువులు ప్రతిధ్వనిస్తాయి. లబ్బైక్ వసఅద్దైక్ (చిత్తము, సౌభాగ్యం) నీ దారి భత్యం స్వచ్ఛమైనది. నీ ప్రయాణ ఖర్చు స్వచ్ఛమైనది. నీ హజ్ పవిత్రమైనది. పాపభారానికి దూరంగా వుంది. ఒక వేళ పాపం డబ్బుతో హజ్‌కు బయలుదేరితే లబ్బైక్ అల్లాహుమ్మ అని పలికినప్పుడు ఆకాశం నుంచి జవాబుగా ఈ అరువులు ప్రతిధ్వనిస్తాయి. లబ్బైక్ వలాసాదైక్ (వద్దే వద్దు, నీరాక శుభము కాదు) నీ దారి భత్యం పాపపు సొమ్ముతో కూడి ఉంది. నీ దారి ఖర్చులు తప్పుడివే. నీ హజ్ అశుభం.

# 'ఖాకీ' డ్రెస్‌కు చెల్లుచీటీ

**మోడల్ పోలీస్ స్టేషన్‌లలో మారనున్న డ్రెస్‌కోడ్**



**రాజధాని ప్రతినిధి ,అమరావతి :** పోలీసులను ఖాకీలు అని. పోలీస్ శాఖను 'ఖాకీవనం' అనే మాటలు ఉపయోగించడానికి ఇకపై అవకాశం ఉండదేమో. అదేమంటే రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు ఎర్ర రంగును మార్చుకుని బూడిద రంగు వేసుకున్నట్టే పోలీస్ డ్రెస్‌కోడ్ కూడా మారిపోతోంది. బ్రిటీష్ కాలంలో ఖాకీ నిక్కరు ఉన్న పోలీస్ యూనిఫామ్ కాస్త పొడుగై ఖాకీ ప్యాంటుగా మారింది. తాజాగా రాష్ట్రంలో పోలీస్ శాఖలో చేపట్టిన సంస్కరణలు పోలీస్ స్టేషన్‌లనే కాదు. పోలీస్ వేషాన్ని కూడా మార్చేస్తున్నాయి. రూ.1.100 కోట్లతో నిర్మించిన గుంటూరు మోడల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. ఆధునిక హంగులతో నిర్మించి అది పోలీసుల యూనిఫామ్ కూడా మార్చేశారు. సుమారు రూ.1.10 కోట్లతో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ పనిచేసే సమయంలో వారు ముదురు నీలిరంగు, లేత నీలిరంగు షర్టు డ్రెస్‌కోడ్‌ను పాటిస్తారు. కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ఇదే డ్రెస్‌కోడ్ అమలు చేస్తారు. 'ఐయామ్ ఏ కాప్' అనే రేడియం స్టిక్కర్ వారి షర్టుపై ఉంటుంది. కార్పొరేట్ వేలాడుతుంది. మహిళా కానిస్టేబుల్ మాత్రం ఖాకీ చీరపై ముదురు నీలం రంగు కోటు డ్రెస్‌కోడ్ పెట్టారు. పోలీసులు ధరించే కొత్త డ్రెస్‌కోడ్‌కు జనం అలవాటు పడేవరకు కొంత వెసులుబాటు కల్పించారు. మోడల్ పోలీస్ స్టేషన్‌లో మాత్రం కొత్త యూనిఫామ్, బయటకు వచ్చే టప్పుడు ఖాకీ డ్రెస్ వేసుకునేలా ప్రస్తుతానికి సంస్కరణలో సడలింపు ఇవ్వడం గమనార్హం.

**బాడీ వోర్న్ కెమెరాలు....**

తొలిదశలో కొత్త డ్రెస్‌కోడ్‌ను అమలు చేస్తున్న పోలీసులకు బాడీ వోర్న్ కెమెరాలను అమర్చనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండువేల బాడీ వోర్న్ కెమెరా సిస్టమ్‌ను అమలు చేయాలని భావించారు. తొలిదశలో 500 కెమెరాలను వినియోగంలోకి తేనున్నారు. ఖాకీ డ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా కొత్త డ్రెస్‌కోడ్‌ను పాటించే మోడల్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి వీటిని అమర్చుతారు. షర్టు బటన్ వద్ద ఈ కెమెరా 32 మెగాపిక్సల్ కెమెరా క్వాలిటీతో 64 జీబీ సామర్థ్యంతో పనిచేస్తుంది. ఆందోళనలు, నిరసనలు చేసే వారితోపాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితోను మర్యాదగా నడుచుకునేలా పోలీసులను ఈ కెమెరాలు కనిపెడుతుంటాయి. ప్రజలే కాదు పోలీసులు పొరపాటుగా వ్యవహరించినా కెమెరా కంటికి చిక్కుతారు. ఎందుకొచ్చిన గొడవ అని కెమెరాను స్విచ్ ఆఫ్ చేస్తే ఎందుకు అలా చేసారో సమాధానం చెప్పుకోవాల్సిఉంటుంది. అంటే బాడీవోర్న్ కెమెరాలు నిరసనలు, రద్దీపై జనం కదలికలను చిత్రీకరించడానికే కాదు విధి నిర్వహణలో అలక్ష్యంగా ఉండే పోలీసులకు చిక్కే.

## సౌదీలో తొలిసారి మహిళా దినోత్సవం



**రియాద్ :** ఇస్లాం దేశమైన సౌదీ అరేబీయాలో తొలిసారి మహిళా దినోత్సవం జరుపుతున్నారు. రియాద్‌లోని కింగ్ ఫహద్ కల్చర్ సెంటర్‌లో ఈ వారాంతంలో మూడు రోజుల పాటు మహిళా దినోత్సవ ప్రత్యేక సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రిన్సెస్ అల్-జవహరా బింట్ ఫహద్ అల్-సౌద్‌తో పాటు రాజకుటుంబానికి చెందిన పలువురు మహిళలు హాజరుకానున్నారు. విద్యారంగంలో మహిళల పాత్ర, సౌదీలో స్త్రీలపై పురుషుల ఆధిపత్యానికి ముగింపు పలకడం, మహిళల హక్కులపై ఇక్కడ చర్చించనున్నారు. విద్య, సాంస్కృతిక, వైద్య, సాహిత్య తదితర ఎన్నో రంగాల్లో సౌదీ మహిళల విజయాన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలకుంటున్నట్లు అరబ్ న్యూస్ అధికార ప్రతినిధి మహమ్మద్ అల్-సైఫ్ వెల్లడించారు. మహిళలు కాలరాస్తున్నారని సైదీపై ఎంతోకాలంగా ఆరోపణ ఉంది.

# ప్యాకేజీకి చట్టబద్ధత ఇవ్వకపోతేనే పోరాటం

**చంద్రబాబునాయుడు**



**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** రాష్ట్రానికి ప్రత్యేకహోదాలో పొందే అన్ని సదుపాయాలు ప్రత్యేక ప్యాకేజీలో ఇస్తున్నప్పుడు తీసుకోవడంలో తప్పులేదని, ఒక వేళ ప్యాకేజీకి చట్టబద్ధత ఇవ్వకపోతే తప్పకుండా పోరాటం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గణతంత్రదినోత్సవం రోజుటెర్రరిస్టులు వంటి ఉగ్రమూకలు దేశంలో అల్లర్లకు కుట్రలు పన్నే అవకాశం ఉన్నందున నిరసనలు సరికాదని, అందుకే అనుమతి నిరాకరించామన్నారు. గుంటూరులో నగరపాలెం, పాత గుంటూరు నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్‌స్టేషన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంటూరు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ మోడల్ పోలీస్‌స్టేషన్లలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించడంతో కేసులు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. ఈ స్టేషన్లలో సీసీ కెమేరాలతోపాటు కానిస్టేబుళ్ల శరీరాలకూ కెమేరాలు అమర్చి ఉంటాయన్నారు. దీంతో నేరస్తులు ఎలాంటి తప్పులు ఫొటోలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడ ఉన్నా సులభంగా పట్టుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖ మరింత కృషిచేయాలన్నారు. అనంతరం పోలీసు కానిస్టేబుళ్ల పరీక్ష ఫలితాలను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం 65 వేల మంది అభ్యర్థులు పరీక్షలు హాజరుకాగా 4,548 మందిని కానిస్టేబుళ్లగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. పోలీసుల కుటుంబాల ఆరోగ్య సంక్షేమం కోసం యాన్యివల్ హెల్త్ చెకప్ పథకాన్ని ప్రారంభించారు. వృత్తిలో ప్రతిభతో కేసులను ఛేధించిన పోలీసు అధికారులకు ఏబీసీడీ అవార్డులను చంద్రబాబు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సాంఘికసంక్షేమశాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు, రాష్ట్ర డీజీపీ సాంబశివరావు, హోంశాఖ కార్యదర్శి అనురాధ, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జానీమూన్, ఎమెల్యేలు మోదుగుల వేణుగోపాలరెడ్డి, ముస్తాఫా, ఆనందబాబు పాల్గొన్నారు.

## 16న గుంటూరులో వైసీపీ యువభేరీ

**రాజధాని ప్రతినిధి గుంటూరు :** వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 16న గుంటూరులో జరిగే యువభేరీ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రత్యేక హోదాపై యువత, విద్యార్థులను మరింత చైతన్యవంతం చేయటంలో భాగంగా జగన్ యువభేరీలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా సంజీవని అంటూ టీడీపీ, బీజేపీలు ఎన్నికల సమయంలో మాట ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ నెల 16న గుంటూరులో జరిగే యువభేరీ కార్యక్రమానికి యువత, విద్యార్థులు పెద్దఎత్తున హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ



**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** నిరుపేద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరిలో వృద్ధులకు, దివ్యాంగులకు పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ప్రతినెలా ఒక్కో కుటుంబానికి 5 కేజీల బియ్యాన్ని దాతల సహాయంతో ఉచితంగా అందచేస్తున్నామని కన్వీనర్ వెలగపూడి విలియం తెలిపారు. ముఖ్య అతిధులుగా టి.వి. రంగారావు, తెదెపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి. ఇబ్రహీం దాతలు మాగంటి బ్రదర్స్, జంగాల సాంబశివరావు, గోకరాజు సురేష్, అన్నె శ్రీనివాసరావు, అంబటి విశ్వేశ్వరరావు, ఏసురత్నం, జక్కా గోపాలరావు సీఆర్‌డీఏ తహశీల్దార్ జయపాల్ గోకవరపు భవానీ గోకవరపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న స్థానిక నాయకుడు ఎండి. ఇబ్రహీంను సత్కరించారు. సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ నిరుపేదల సేవా సంఘం నిర్వహిస్తున్న ప్రజా ప్రయోగ పనులను ప్రశంశించారు. ఎక్కువ మంది దాతలు ముందుకు వచ్చి నిరుపేద ప్రజలకు సహాయం చేయుచున్నారు.

## భూముల విస్తీర్ణం తగ్గింపు

**హైకోర్టును ఆశ్రయించిన అనంతవరం రైతులు**

**హైదరాబాద్ :** నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ నిమిత్తం భూసమీకరణ సథకం కింద తాము భూములు ఇచ్చామని.. అధికారులు ప్రస్తుతం ఆ భూముల విస్తీర్ణాన్ని తగ్గించి చూపుతున్నారని పేర్కొంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన వ్యవసాయదారులు వై. వెంకయమ్మ మరో 7 మంది హైకోర్టును ఆశ్రయించారు. భూసమీకరణ సమయంలో తాము చూపిన విస్తీర్ణం మొత్తానికి ప్రయోజనాలు కల్పించేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.రాజశేఖర్‌రెడ్డి ఈ వ్యాజ్యంపై విచారణ జరిపి ప్రతివాదులు ఏపీ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, సీఆర్‌డీఏ కమిషనర్ , డిప్యూటీ కలెక్టర్, గుంటూరు ఆర్డీవో, తుళ్లూరు తహశీల్దార్‌కు నోటీసులు జారీచేశారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో ప్రమాణపత్రాలు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వారం రోజులు వాయిదా వేశారు. ఏపీ సీఆర్‌డీఏ చట్టం ప్రకారం ఫారం నంబరు 9.3 ప్రకారం భూసమీకరణ పథకం కింద రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చామని.. ఫారం నంబరు 9.5 కింద తమ భూముల్ని నమోదు చేస్తూ విస్తీర్ణాన్ని అధికారులు కుదిస్తున్నారని వెంకాయమ్మ పేర్కొంన్నారు. తాను 3.74 ఎకరాలు ఇస్తే.. దాన్ని 3.39 ఎకరాలుగా సీఆర్‌డీఏ అధికారులు పేర్కొంటున్నారన్నారు. ఇదే తరహాలో ఇతర పిటీషనర్లు ఇచ్చిన భూములు విస్తీర్ణాన్ని కుదిస్తున్నారని వారి తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. నోటీసులు జారీచేస్తూ ప్రమాణపత్రాలు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ముస్లింలకే మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కేటాయించాలి

**ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ**

**చిలకలూరిపేట :** చిలకలూరి పేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ముస్లింలకు కేటాయించాలని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ అన్నారు. ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ముస్లిం సంఘాల సమావేశం నిర్వహించారు. 2014 ఎన్నికల సమయంలో మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ముస్లింలకు కేటాయిస్తానని మంత్రి ప్రత్తిపాటి హామి ఇచ్చారని, అయితే నేటికి పదవిని ముస్లింలకు ఇవ్వకపోవటం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో 25 శాతంగా ముస్లింలు ఉన్నప్పటికీ వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూడటం అన్ని పార్టీలకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే సత్తా ముస్లింలకు ఉందని, వారిని ఓట్లకే గాక సీట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పోరాడి తేనే పదవులు వస్తాయనుకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు యార్డు చైర్మన్ పదవిని ముస్లింకు కేటాయించి, వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్, నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు రహీం, పట్టణ అధ్యక్షుడు ఆదాం షఫీ, ఉపాధ్యక్షులు సుభానీ, కార్యదర్శి పఠాన్ కరిముల్లా, మండల అధ్యక్షులు షేక్ అప్పాపురం అమీర్‌జానీ, నాదెండ్ల మండల అధ్యక్షులు సయ్యద్ మస్తాన్‌వలి, షేక్ బాజీ, మస్తాన్‌వలి, బషీర్, అధ్యాపకులు షేక్ జబ్బార్ పాల్గొన్నారు.

# ప్రేమికుల రోజు

## హ్యాపీ వాలంటైన్స్ డే





వేలంటైన్
డేని ఒక్కొక్కరూ ఒక్కోవిధంగా
గుర్తించినా ఆయన మాత్రం మానవాళి
సుఖసంతోషాలతో ఉండాలని ప్రపంచం పిల్లల
కేరింతలతో, శాంతి సౌభాగ్యాలతోవర్ధిల్లాలని ఆనాటి
ప్రభువుల యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా కృషిచేశారు.
ఆయన చనిపోయిన రోజైన ఫిబ్రవరి 14న వాలంటైన్స్
డేగా జరుపుకుంటున్నాం...
ప్రపంచ మానవాళికి ప్రాతిపదిక సామాన్య
కుటుంబమేనని, కుంటుంబాలు ఆనందంగా ఉంటే ఆ
సమాజం, ఆ దేశం, ప్రపంచం స్వర్గమవుతుందని
అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని
రాజధాని వార్తలు ఆకాంక్షిస్తుంది.










## అన్నదాతకు శఠగోపం!

### స్థలాల రిజిస్ట్రేషన్ విలువ తగ్గించే యత్నం

**రాజధాని ప్రతినిధి,మంగళగిరి :** రాజధాని నిర్మాణానికి భూసమీకరణలో భూము లివ్వని రైతుల నుంచి సేకరణ ద్వారా తీసుకునేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అయితే ఇప్పటికే సమీకరణలో భూములు ఇచ్చిన రైతుల నుంచి భూములను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో అదే సమయంలో రైతులకు తిరిగి ఇచ్చే స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3న, తుళ్లూరులో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మరో మూడు కార్యాలయాలు మందడం అనంతవరం, ఉండవల్లి గ్రామాలలో ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో రైతులకు తిరిగి ఇచ్చే స్థలాలకు ప్రభుత్వ విలువ గజము రూ.10 వేలకు తగ్గకుండా ఉంటుందని, వాణిజ్య స్థలాలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల లోపు ఉండేలా చర్యలు తీసుకుని, రైతులకు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో రైతులు తమ స్థలాల విలువ పెరుగుతుందని ఆశించారు.

సమీకరణలో భూములిచ్చిన రైతులకు తిరిగి ఇచ్చే స్థలాల విలువ గజానికి రూ.10 వేలు ఉంటే, భూములు ఇవ్వని రైతుల నుంచి సేకరించాల్సిన భూములు సేకరిస్తే ఆ రైతులు అదే విలువ తమకు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది కలుగుతుందని భావించి ఇప్పుడు ప్లేటు ఫిరాయిస్తున్నట్లు తెలిసింది. రైతులకు తిరిగి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు మాత్రం ఇప్పుడు ఎకరాకు ఉన్న విలువ రూ.4 లక్షల నుంచి రూ. 6 లక్షలతో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అప్పుడు రైతులు విక్రయించుకునేందుకు ధరలు పడిపోయే అవకాశం ముండగా, అవసరానికి బ్యాంక్‌లలో పెట్టి రుణం తీసుకోవాలన్నా రూ.2.50 లక్షలకు మించే ఇచ్చే స్థలాలకు చదరపు గజము రూ.10 వేలు నిర్ణయిస్తే వెయ్యి గజాల స్థలం రూ కోటి విలువతో ఉండగా వాణిజ్య స్థలాలు 450 గజాలకు రూ.45లక్షలు, 200 గజాలు ఇచ్చే గ్రామాలలో రూ.20లక్షలు విలువ ఉంటుంది. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

### క్యాపిటల్ గెయిన్ రెండేళ్లతో రైతులకు నష్టం

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు క్యాపిటెయిల్ గెయిన్‌ను రద్దు చేసిన ప్రభుత్వం రెండేళ్లు మాత్రమే కాలపరిమితి విధించడంతో రెండేళ్ల తర్వాత స్థలాలు ధరలు ప్రభుత్వం పెంచితే విక్రయించుకున్న రైతులు క్యాపిటల్ గెయిన్‌ను సుమారు నలభైశాతం చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల తర్వాత ధరలు పెంచినా రైతులే తీవ్రంగా నష్టపోయేప్రమాదముంది.

## వేగంగా సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణం

- బాధితుల ఆందోళన
- పునరావాసం, పరిహారంపై స్పష్టత లేని వైనం

**రాజధాని ప్రతినిధి- తుళ్ళూరు :** ఆఘ మేఘాలమీద తుళ్ళూరు మండలంలో సీడ్ యాక్సెస్ రోడ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. తుళ్ళూరు, రాయపూడి, తదితర గ్రామాలలో కాలనీలు, గ్రామాల మీదుగా ఈ రహదారులు నిర్మిస్తున్నారు. నిర్వాసితులకు పునరావాసం ఎప్పుడు కల్పిస్తారు...ఎలా కల్పిస్తారు అనే విషయాలపై ఇంతవరకు అధికారులు స్పష్టత ఇవ్వలేదు. దీంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రత్యేక హోదా కోసం ప్రవాసాంధ్రులు

**నార్త్ కరోలినా (ఛార్లెట్) :** అమెరికాలోని ఉత్తర కరోలినా ఛార్లెట్ నగరంలో ప్రవాసాంధ్రులు ప్రత్యేకహోదాకు మద్ధతుగా గళమెత్తారు. ప్రత్యేక హోదాపై రాష్ట్ర ప్రభుత్వం తీరును, రాష్ట్రంలో తలెత్తుతున్న పరిణామాలపై, నేతలు నిరసన తెలిపారు. ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వారు ప్లకార్డులతో నిరసన తెలిపారు. టాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి ప్రత్యేక హోదాకు మద్దతు కురువైందని, ఇది ఇలాగే కొనసాగితే తెలుగు సినిమాలను బాయ్ కాట్ చేస్తామని ఎన్‌ఆర్‌ఐలు హెచ్చరిస్తున్నారు. ఓ మంచి కారణం కోసం మద్దతు తెలపాల్సిందిగా టాలీవుడ్, ఇండస్ట్రీని కోరారు. 'ఏపీకి ప్రత్యేక హోదా కావాలి' అనే నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తిపోయింది.

## తెదేపా కార్యకర్తలకే పింఛన్లు, ఇళ్లు

**రాజధాని ప్రతినిధి-ఫిరంగిపురం :** తెదేపా ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు తప్ప అర్హులకు పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయడం లేదని తాడికొండ వైకాపా ఇన్‌ఛార్జి కత్తెర హైన్రీక్రిష్టనా అన్నారు. ఫిరంగిపురంలోని శాంతి పేటలో గడపగడపకూ వైకాపా నిర్వహించారు. క్రిష్టినా కాలనీలో సభ్యురాలు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నన్నం సునీత, మండల అధ్యక్షుడు సయ్యద్ హబిబుల్లా పాల్గొన్నారు.

# ఏపీకి అధికార పక్షాల ద్రోహం

- ప్రత్యేక హోదా కోసం 9 నుంచి నాలుగు రోజులు నిరవధిక దీక్ష
- సామాజిక హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ విజ్ఞప్తి



నందిగామ బహిరంగ సభలో మాట్లాడుతున్న రామకృష్ణ, పాల్గొన్న ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘాల నేతలు

**రాజధాని ప్రతినిధి :** పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర విభజన బిల్లులో ఇచ్చిన హామీలు, ప్రత్యేక హోదాను అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ తప్పక అభివృద్ధి చెందుతుందని... బీజేపీ, టీడీపీ ఏపీ ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని సామాజిక హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. పదేళ్లపాటు ఏపీకి ప్రత్యేక హోదా కావాలని బీజేపీ వెంకయ్యనాయుడు, కాదు పదిహేనేళ్లు కావాలని చంద్రబాబు నాయుడు పోటీపడ్డారని, ఇప్పుడు ప్రత్యేక హోదా వద్దు, ప్యాకేజీ ముద్దు అని ఇద్దరు కూడ పలుక్కుని జనం చెవ్వుల్లో పువ్వులు పెడుతున్నారని రామకృష్ణ విమర్శించారు. ఈ స్థితిలో ఏపీకి ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న విశాఖపట్టణంలో నాలుగు రోజుల పాటు నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్నట్టు రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ నిరవధిక దీక్షను అల్లూరి సీతారామరాజు మనవడు సత్యనారాయణ రాజు చేపడతారని, ఈ దీక్షకు మేధావులు, విద్యార్థులు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఆ ప్యాకేజీకి చట్టబద్ధత ఉందా? లేక పోతే ఇప్పటి వరకూ ఎందుకు చట్టబద్ధత కల్పించలేదని రామకృష్ణ ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను కోరితే రాజకీయాలు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు. మేధావులు, విద్యార్థులు బీజేపీ, టీడీపీ వ్యవహారాన్ని నిశితంగా గమనిస్తున్నారని, త్వరలోనే 'ఇద్దరు మోసగాళ్లు' అనే సినిమా విడుదల కానుందని ఎద్దేవ చేశారు. ఇద్దరు మోసగాళ్లుగా వెంకయ్యనాయుడు, చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోవటం ఖాయం అన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు ప్రతిపక్షాలతో కలిసి ప్రత్యేక హోదా సాధన కోసం ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. వెనుకపడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని, జిల్లాకు రూ.50 కోట్లు ముష్టివేసి, ఈ బడ్జెట్‌లో నయా పైసా ఇవ్వలేదన్నారు. విశాఖ రైల్వే జోన్ ప్రస్థావన లేదు, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి చిల్లిగవ్వ కేటాయించలేదని,పైగా నాబార్డు నుంచి రుణం తీసుకోమంటున్నారని విమర్శించారు. విభజన బిల్లులోని హామీలన్నింటిని అమలు పరిచేవరకూ తాము ఆందోళన చేస్తామన్నారు. ఇక రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ కింద నిధులు కేటాయించినా ఖర్చు చేయటం లేదన్నారు. ఆయా సబ్‌ప్లాన్‌ల కింద నిధులను వేరే శాఖలకు బదిలీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో మైనార్టీ వర్గాలకు చెందిన ఒక్క ఎమ్మెల్యే కూడా లేదని,ఇక ఏపీలో మైనార్టీలకు, గిరిజనులకు ప్రాతినిధ్యం వహించే మంత్రి లేదన్నారు. మైనార్టీలకు గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని రామకృష్ణ హెచ్చరించారు.

### పోలవరం, ప్రత్యేక హోదాలపై స్పష్టమైన ప్రకటన రావాలి.

ప్రత్యేక హోదా కోసం 9 నుంచి విశాఖపట్నంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరవధిక నిరాహారదీక్షలు నిర్వహించనున్నట్టు ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీ సాధనా సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి రాయితీలతో కూడిన ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, కనీసం నిరసన తెలుపుకునే హక్కును కూడా కాలరాయడం దారుణమన్నారు. అన్ని పక్షాలు కలిసి ఉద్యమించకుండా ఎవరికి వారు ఉద్యమం నిర్వహిస్తే కేవలం 2019 ఎన్నికల కోసం అనుకోవాల్సి వస్తుందన్నారు. ద్రోహం చేసినట్లే భావించాల్సి ఉంటుందన్నారు. రిలే నిరాహారదీక్షలలో అల్లూరి సీతారామరాజు మేనల్లుడు కూడా పాల్గొంటారనీ, పోలీసులు అనుమతిస్తారనే ఆకాంక్షిస్తున్నామన్నారు.

## ఎకనామిక్ సిటీకి 5,000 ఎకరాలు

### కృష్ణా జిల్లా పరిటాల పరిసరాల్లో సమీకరణ

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** రాష్ట్రంలో మరో భారీ భూసమీకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అమరావతి బాహ్యవలయ రహదారి సమీపంలో కృష్ణా జిల్లా కంచికచర్ల మండలం పరిటాల పరిసర ప్రాంతాల్లో 5, 000 ఎకరాలను భూసమీకరణ విధానంలో తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. . రాష్ట్రంలో రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై సీఎం వెలగపూడి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రహదారులకు సంబంధించి పలు సూచనలు జారీ చేశారు. అమరావతి బాహ్యవలయ రహదారిని ఆరు లేన్లలో నిర్మిస్తున్నప్పటికీ భవిష్యత్ అవసరాల దృష్ట్యా 8 వరుసల రహదారిగా మార్చేందుకు వీలుగా భూములను సేకరించాలని సీఎం ఆదేశించారు. ఈ రహదారికి సమాంతరంగా రైల్వే లైను నిర్మాణం అవసరమన్నారు.అమరావతి-రాయలసీమ జిల్లాల ఎక్స్‌ప్రెస్ వే అలైన్‌మెంట్‌లో చేసిన మార్పులను సీఎం పరిశీలించారు. ఈ మార్పులతో రహదారి 75 కిలోమీటర్ల మేర పెరిగింది. ఎక్స్‌ప్రెస్ వేకు మూడు నెలల్లో భూసేకరణను పూర్తి చేయాలన్నారు.భూసేకరణపై కృష్ణా, గుంటూరు, ప్రకాశం, వైఎస్సార్, కర్నూలు, అనంతపురం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చర్చించారు.

చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్‌కు తిరుపతి- వైకుంఠమాల, విశాఖ - సౌందర్యమాల, అమరావతి- బౌద్ధమాలను అనుసంధానం చేయాలన్నారు.

## ప్రత్యేక హోదా కోసం జనసేన సంతకాల సేకరణ

**పొన్నూరు :** రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక సాధన ఒక్కటే మార్గమని దిశగా జనసేన పార్టీ పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి చందు అన్నారు. స్థానిక ఆచార్య ఎన్‌జి రంగా విగ్రహం వద్ద ప్రత్యేకహోదా సాధన సంతకాల సేకరణ నిర్వహించారు. బండ్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకుంటామని మాట ఇచ్చిన బీజేపీ మాట నిలబెట్టుకోవాలని. అన్నారు. ప్రజా బ్యాలెట్‌ను ఏర్పాటు చేసి సంతకాల సేకరించారు. కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ పవన్ కళ్యాణ్ అధ్యక్షుడు చేబ్రోలు పున్నారావు (పవన్) అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు.



సంతకాలు చేస్తున్న జనసేన కార్యకర్తలు

## శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద నూతన చిత్రం ప్రారంభం



**రాజధానిప్రతినిధి, కోనసీమ - జిఎన్.రావ్ :** ముమ్మిడివరం నియోజకవర్గ పరిధి సిహెచ్.గున్నేపల్లిలో ఉన్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద కార్తీక్ క్రియేషన్ బ్యానర్‌పై నూతనంగా నిర్మిస్తున్న సినిమాలోని షూటింగ్ తొలి సన్నివేశాన్ని శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రసిద్ధి ఇంజనీరింగ్ కళాశాల కోశాధికారి కల్వకొలను తాతాజీ, వ్యాపారవేత్త గుర్రం రామకృష్ణ క్లాప్‌కొట్టి చిత్రం ప్రారంభించారు. ఈ చిత్రంలో శరత్‌బాబు, ధనరాజ్, షేకింగ్ శేషు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హీరోలుగా చిన్ని ప్రకాష్, హరికృష్ణ, హీరోయిన్‌గా అర్చనశ్రీ లను పరిచయం చేస్తున్నట్లు దర్శకుడు బంగారం తెలిపారు. ఈ చిత్రం ద్వారా ప్రేమలో పడి మోసపోయిన అమ్మాయి కథగా ఈ చిత్రం తీస్తున్నామని, అమ్మాయిలు గుడ్డిగా ప్రేమించి మోసపోకూడదూ అనే సందేశాన్ని ఈ చిత్రం ద్వారా యువతకు అందిస్తున్నట్లు తెలిపారు. చిత్రానికి నిర్మాతలుగా జంగా భరత్, గొలకోటి హరికృష్ణలు కాగా కెమెరామేన్‌గా నాగార్జున పెన్నా, కోడైరక్టర్ ఎం.శామ్యూల్ వ్యవహరిస్తున్నారు.

## 13 నుండి శ్రీదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ పూజలు



**రాజధానిప్రతినిధి, అమలాపురం :** కోనసీమలో అమలాపురం పట్టణం శ్రీదేవి మార్కెట్‌లో వేంచేసియున్న శ్రీదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 11 నుండి 21వ తేది వరకు విశేష పూజలు జరుగుతాయని ఆలయ చైర్మన్ గంగాబత్తుల రాంబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే ఆలయం వద్ద అమ్మవారి జన్మదినోత్సవ వార్షికోత్సవం మహాసంప్రోక్షణ, శతచండీ యాగం, పంచవిశతి, కలశ మహాకుంభాభిషేకం జరుగుతాయని అన్నారు. ప్రతిరోజూ గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, గోపూజ, సూర్య నమస్కారాలు, మండపారాధన, సుందరకాండ పారాయణం, రుద్రాభిషేకం, అమ్మవారికి రోజుకు ఒక ద్రవ్యంతో అభిషేకం, చండీ జపం, చండీ పారాయణం, నీరాజన మంత్రిపుష్పం, ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ పుల్లేటకుర్తి సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో 11 మంది ఆగమ పండితులచే ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. ఈ నెల 22వ తేది బుధవారం మధ్యహ్నాం అన్నసమారాధన జరుగుతుందన్నారు. అదేరోజు ఆలయం వద్ద అమ్మవారికి అలంకరించిన 10 పట్టుచీరలకు వేలం పాట నిర్వహిస్తారన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని చైర్మన్ రాంబాబు కోరుతున్నారు.

## కామాక్షీ పీఠాన్ని సందర్శించిన సినీ నటుడు బ్రహ్మాజీ



**రాజధానిప్రతినిధి- అమలాపురం :** ప్రముఖ సినీ నటుడు బ్రహ్మాజీ కుటుంబ సభ్యులతో కలసి అమలాపురంలోని కామాక్షీ పీఠాన్ని సందర్శించారు. బ్రహ్మాజీ సతీమణి శాశ్వతి, కుమారుడు, వర్ధమాన హీరో సంజయ్, హీరోయిన్ మధుమిత, మరో హీరో కీర్తిచంద్రలు కామాక్షీ పీఠాన్ని సందర్శించి కామాక్షీ ప్రేమ మందిరంలోని చిన్నారులతో కలసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ తాము ఎన్నో ప్రాంతాల్లో పర్యటించామని, ఇంతటి ఆనందం మరెక్కడా లభించలేదని అన్నారు. అలాగే పీఠాధిపతి కామేశమహర్షిని ప్రేమ మందిరం చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా బ్రహ్మాజీ దంపతులు శ్రీకామాక్షీ అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం ప్రేమ మందిరం చిన్నారుల కోసం రూ.15వేల చెక్కును పీఠాధిపతి కామేశ మహర్షికి అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ దంపతులను దుశ్శాలువా కప్పి సన్మానించారు.

**భీమేశ్వరస్వామిని దర్శించుకున్న బ్రహ్మాజీ దంపతులు :** ద్రాక్షారామంలో వేంచేసియున్న శ్రీభీమేశ్వరాలయాన్ని సినీ నటుడు బ్రహ్మాజీ సందర్శించుకున్నారు. మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. దర్శనాంతరం బేడా మండపంలో వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు.

## మందేశ్వరస్వామిని దర్శించిన హీరో శ్రీకాంత్,ఊహ



**రాజధాని ప్రతినిధి, కొత్తపేట :** తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం మందపల్లి మందేశ్వర ఆలయానికి సినీ నటుడు శ్రీకాంత్, సతీమణి ఊహ విచ్చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరిజిల్లా ఇరగవరం వాస్తవ్యులు తంగిరాల ప్రదీప్ సిద్ధాంతి ఆధ్వర్యంలో మందేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించుకున్నారు. పాలకమండలి చైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి, ఆలయ ప్రధానార్చకులు అయిలూరి శ్రీరామమ్మూర్తి, సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వామివారిని దర్శనం చేసుకోవాలని ఎంతో కాలం నుండి అనుకుంటున్నానని ఇన్నాళ్ళకు అది నిజమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన సతీమణి ఊహ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. వీరి వెంట నిర్మాత విజయ్ కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి, పాలకమండలి సభ్యులు పినిశెట్టి శ్రీదేవి, నల్లా శ్రీరామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్షణం.. క్షణం టెన్షన్..టెన్షన్

ప్రజలు, ప్రభుత్వం, ప్రతిపక్షాలు జల్లికట్టుపై వాదోపవాదాలు, చర్చలు జరుపుతుండగా, మనార్ గుడిమాఫియా రాజకీయాలకు పదునుబెట్టి,సీఎం పీఠంపై అధిష్టించడానికి పథకరచన చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా తమిళ రాజకీయాలు మారిపోయాయి. పార్టీ అధినాయకత్వాన్ని చేజిక్కించు కోవడమేకాకుండా ఆదివారం పన్నీర్‌సెల్వంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయించడంలో విజయం సాధించారు. చిన్నమ్మ ఆదేశాలను శిరసావహిస్తానని ఆయనతోనే అనిపించారు. ఈనెల 7న శశికళ ప్రమాణస్వీకారం రుపుతారని పత్రికల్లో వార్తలు వస్తున్న సమయంలో సౌమ్యుడు, విధేయి అని పేరుతెచ్చుకున్న పన్నీర్ సెల్వం తల విదిల్చారు. తనతో బలవంతంగా రాజీనామా చేయించారని, తనకు అవకాశం ఇవ్వాలని రోజంతా జయలలిత సమాధివద్ద మౌనముద్రవేసిన పన్నీర్ విలేకరులతో తెలపగానే పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన శశికళ ఎమ్మెల్యేలను గుర్తుతెలియని చోటికి మార్చి తనకు శాసనసభలో బలం ఉందని, రాష్ట్ర అదనపు గవర్నర్ విద్యాసాగర్‌కు కబురు పంపారు. జయలలిత మరణంపై అనుమానాలున్న ప్రజలు, నెట్‌జనులు, సినీ వర్గాలు ఈ విపత్కర సమయంలో పన్నీర్‌సెల్వంకు బాసటగా నిలిచాయి. అంతేకాదు, కాంగ్రెస్, ప్రతిపక్ష డీఎంకేలు కూడా ఆయనకు తోడ్పాటు నందించాయి. ఈసమయంలో జయలలిత మరణంపై కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తామనడంతో నిజానిజాలు తెలుసు కోవాలనుకుంటున్న ప్రజలు రాజకీయ పరిణామాలను ఆసక్తిగా చూస్తున్నారు.

ఈ వ్యవహారంపై గవర్నర్ రాజ్యాగ, న్యాయ నిపుణుల సలహాలతో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గురువారం రాత్రి ముంబైనుంచి చెన్నై చేరుకున్న ఆయన ఆపద్దర్మ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంతో 15 నిముషాలు, శశికళతో అరగంట మాట్లాడినట్టు భోగట్టా... భేటీ తర్వాత శశికళ పోయెస్ గార్డెన్ ఇంట్లో ఫైళ్లు విసిరికొట్టి, ఏడ్చినట్లు మాధ్యమాలు తెలుపుతున్నాయి.

– ఖాన్



ప్రస్తుతం బంతి గవర్నర్ వద్దనుండటం,
ఆయన నాలుగు పరిష్కారమార్గాల్లో ఏదో ఒకటి ఎంచుకోవడం జరగనుంది.
1. పన్నీర్ సెల్వంకు అధికారం ఇవ్వడం, 2. శశికళకు పట్టం కట్టడం, 3. సమస్యను నాన్చడం, 4. రాష్ట్రపతిపాలన విధించడం. దీనిలో ఒకటి నిర్ణయించుకునేవరకు దేశప్రజలకు మరీ ముఖ్యంగా రాష్ట్ర వాసులకు క్షణం,..క్షణం టెన్షన్...టెన్షన్...

### దూకుడు పెంచిన సెల్వం

కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల అండతో ఆపద్ధర్మ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం దూకుడు పెంచారు. శశికళ విధేయులపై వేటు వేస్తున్నారు, దీంతో శశికళ శిబిరం విలవిల్లాడుతోంది. ఆమెకు వ్యతిరేకులైన ఇద్దరు ఐఏఎస్‌లపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. తద్వారా అధికార వర్గాల మద్దతును కూడగడుతున్నారు. శశికళ ప్రస్తుతం నివాసం ఉంటున్న పోయెస్ గార్డెన్ ఇంటిని జయలలిత స్మారక భవనంగా మారుస్తా మని పన్నీర్ సెల్వం ప్రకటించారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించారు. ఈ నిర్ణయాలన్నీ శశికళను దిమ్మ తిరిగేలా చేసి ఆత్మరక్షణలో పడేశాయి.

ఇన్నాళ్లూ శశికళ మద్దతుదారుడిగా ఉన్న అన్నాడీఎంకే ప్రిసీడియం చైర్మన్ మధుసూదనన్ అనూహ్యంగా పన్నీర్ సెల్వం పక్షాన చేరిపోయారు. ఎమ్మెల్యేలంతా పన్నీర్ వద్దకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 'అమ్మ' ఆత్మ ఇచ్చిన ఆదేశాల మేరకు మధుసూదనన్‌ను అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శిగా నియమిస్తానని పన్నీర్‌సెల్వం ప్రకటించారు. అన్నాడీఎంకేలో జయలలితకు ప్రతినిధిగా పార్టీ వ్యవహారాలన్నీ నడిపిన మధుసూదనన్ ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయించడం శశికళకు పెద్ద షాక్ అనే చెప్పాలి.

పన్నీర్ సెల్వంకు శాసన సభలో బలనిరూపణ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని డీఎంకే కార్య నిర్వాహక అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత స్టాలిన్ గురువా రం ఒక ప్రకటన ద్వారా గవర్నర్‌ను కోరారు. బల నిరూపణకు అవకాశం ఇస్తే తాము మద్దతు ఇస్తామని ఈ చర్య ద్వారా స్టాలిన్ పరోక్షంగా సంకేతాలిచ్చారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు కూడా పన్నీర్‌కు మద్దతు ప్రకటించడం శశికళను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. బీజేపీ సైతం పన్నీర్‌కు పరోక్షంగా సహకరిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలన్నీ అంచనా వేసుకున్నందు వల్లే పన్నీర్ సెల్వం రెండు రోజులుగా ధీమాగా కనిపిస్తున్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి బయటకు వచ్చాక ఆయన మరింత ధీమాగా కనిపించారు. గవర్నర్, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆయనకే అనుకూలంగా ఉంటుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# అంగరంగ వైభవంగా నరసింహుని రథోత్సవం

**కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 6వ తేది రాత్రి 10 గంటలకు ఎదురు సన్నాహంతో కళ్యాణ తంతు ప్రారంభమైంది. అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరుకు చెందిన ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీరాజా బహుద్దూర్ శ్రీవారి తరపున, అర్చకస్వాములు అమ్మవారి తరపున వివాహకర్తలుగా నిలిచి కల్యాణానికి శ్రీకారం చుట్టారు. తొలుత స్వామిని, తరువాత అమ్మవార్లను వేదపండితులు మంత్రోచ్ఛరణలు మధ్య అర్చకస్వాములు, ఆలయ అధికారులు, ట్రస్టుబోర్డు, ఉత్సవ కమిటీ సభ్యులు పల్లకీలో వేర్వేరుగా కల్యాణ మండపం వద్దకు ఊరేగిస్తూ తీసుకొచ్చారు. స్వామి వారు, అమ్మవార్లకు అంతర్వేదికు చెందిన పోతురాజు కుటుంబీకులు గతంలో ఇచ్చిన ఆభరణాలను అర్చక స్వాములు అలంకరించారు. స్వామి వారి కల్యాణం మంగళవారం తెల్లవారు జామున 12.21 నిముషాల సుముహూర్తానికి మృగశిర నక్షత్రయుక్త తులాలగ్న పుష్కరాంశలో వైష్ణవ సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్ నేతృత్వంలో ఆస్థానాచార్య వింజమూరి రామరంగాచార్య పర్యవేక్షణలో వేదపండితుల సారథ్యంలో అర్చకస్వాములు కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణం నిర్వహణలో



ఆనవాయితీ ప్రకారం పేరూరు వేదపండితులు వచ్చి స్వామిని సేవించుకున్నారు. ఆనవాయితీగా స్వామికి తలంబ్రాలు బియ్యాన్ని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పాలమూరు కుటుంబీకులు తీసుకువచ్చారు. కల్యాణం అనంతరం స్వామి వారి తలంబ్రాల అక్షింతలు కోసం భక్తులు ఎగబడటం కనిపించింది. స్వామి, అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కల్యాణ మండపం వద్ద నిర్మించిన భారీ షెడ్లలో భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆశీనులై స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులు లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లలో బారులుతీరారు. ఈ ఏడాది కల్యాణోత్సవాలకు ఎలాంటి పాస్‌లను దేవస్థానం వారు విడుదల చేయలేదు. భక్తులకు ఎటువంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

భీష్మ ఏకాదశి పర్వదినాన అంతర్వేదిలో స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అయిన మరుసటి రోజు జరిగే ఈ రథోత్సవానికి పలు జిల్లాల నుండి భక్తుల తాకిడి ఎక్కువై అంతర్వేది జనసంద్రంగా మారింది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రథంపై అధిరోహింపజేసి ఈ రథోత్సవాన్ని మధ్యాహ్నం 2.42 గంటలకు మెరక వీధి నుండి మొదలుపెట్టి పల్లపువీధిలోని 16 కాళ్ళ మండపానికి చేరుకుంది. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీరాజా బహుద్దూర్, ట్రస్టు బోర్డు సభ్యులు నేతృత్వంలో రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఈ యాత్రలో సోదరి ఆశ్వరూఢాంబికకు, స్వామి వారు చీర, సారె ఇవ్వడం ఆనవాయితీ కాబట్టి స్వామి వారి తరపున ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్ ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కాల వెంకట్రావు నేతృత్వంలో దేవాదాయశాఖ అధికారులు భక్తులకు సేవలందించారు. రథోత్సవంలో కూడా ఎలాంటి అపశృతులు దొర్లకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ రథోత్సవం కన్నుల పండువగా సాగింది.

## కోనసీమలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

### డిప్యూటీ సిఎం నిమ్మకాయల చినరాజప్ప

**పి.గన్నవరం ప్రతినిధి :** కోనసీమలో కొబ్బరి పంట అధికంగా ఉన్న రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందడంలేదని ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సిఎం నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం కొర్లపాటివారి పాలెంలో రూ.20లక్షలతో నిర్మించిన సామాజిక భవనం, అంబాజీపేట సొసైటి ఆధ్వర్యంలో రూ.18 లక్షలతో నిర్మించిన గోదామును ఏఎంసి చైర్మన్ అరిగెల బలరామమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గణపతి వీరరాఘవులు సమక్షంలో డిప్యూటీ సిఎం ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సిఎం మాట్లాడుతూ కొబ్బరి రైతులను ఆదుకునేందుకు నిరంతరం నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు



అమలాపురం నియోజకవర్గ పరిధిలో, అల్లవరం మండలం శామంతకుర్రులో 12 ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు రాజప్ప తెలిపారు. ఇటీవల సిపిసిఆర్ఐ డైరక్టర్ డాక్టర్ చౌడప్ప పర్యటించారన్నారు. కడియం సమీపంలోని మాధవరాయుడు పాలెంలో సిపిఆర్ఐ ప్రాంతీయ కార్యాలయ ంను త్వరలో ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. కొబ్బరి చెట్ల నుండి లభించే నీరా(కొబ్బరి కల్లు)ను అబ్కారీ చట్టం నుండి తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. కొబ్బరి ఒలుపు, దింపు కార్మికులు సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం రాయితీపై యంత్రాలు అందిస్తుందన్నారు. అనంతరం వెంకటరాజు ఆయిల్ మిల్లు వద్ద ఉద్యానవన శాఖ ఏర్పాటుచేసిన కొబ్బరి ఒలుపు యంత్రం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరిగెల బలరామమూర్తి ఆధ్వర్యంలో డిప్యూటి సిఎంను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జడ్పి చైర్మన్ నామన రాంబాబు, ఆర్డివొ జి.గణేష్‌కుమార్, ఉద్యానవన శాఖాధికారి సిహెచ్. శ్రీనివాసులు, ఎంపిపి దాసరి వీరవెంకట సత్యనారాయణ, జడ్పి టిసి బొంతు పెదబాబు, సర్పంచ్‌లు సుంకర సత్యవేణి, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు ఈత కోట సత్యవతి, కత్తుల నాగమణి, నాయకులు గణపతి బాబులు, సుంకర బాలాజీ, మేడిద శ్రీనివాసరావు, దొమ్మేటి పరమే శ్వరరావు, డొక్కా నాథ్‌బాబు, కత్తుల బాబులు, మేడిద చిన్నా, రవణం రాము తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీల్లో డబల్ క్రౌన్ సాధించిన స్వాతిక్



**రాజధాని ప్రతనిధి - అమలాపురం :** అమలాపురం పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మిక్సడ్ డబుల్స్, మెన్ డబుల్స్ విభాగాల్లో విజయం సాధించి డబుల్ క్రౌన్ సాధించాడు. మిక్సడ్ డబుల్స్‌లో కాకినాడకు చెందిన కె.మనీషాతో, మెన్ డబుల్స్‌తో ముంబాయికి చెందిన చిరాక్‌శెట్టితో జోడిగా ఆడి విజయం సాధించాడు. త్వరలో వియత్నాంలో జరిగే ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించాడు.

## వీరేశ్వరుని దేవస్థానంలో ఐదురోజుల పాటు శివరాత్రి ఉత్సవాలు

**రాజధానిప్రతినిధి, ముమ్మిడివరం :** ఐ.పోలవరం మండలం మురమళ్ళలో వేంచేసియున్న శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 24 నుండి ఐదురోజుల పాటు మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా జరపనున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికను స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మురమళ్ళ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంపన భీమరాజు, ఆలయ పాలకమండలి సభ్యులు, పండితులు నాగాభట్ల రామకృష్ణమూర్తి, పెటేటి చంటిబాబు, ఉండి కాశీ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో గోవిందమాల, దీక్షాధారణ

**రాజధాని ప్రతినిధి, కొత్తపేట :** ఆత్రేయపురం మండలం ప్రసిద్ధి చెందిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు గోవింద మాలా దీక్షాధారణ నిర్వహించారు. మాల ధరించే భక్తులకు వస్త్రాలు, దీక్షా సామాగ్రి, ఉచిత భోజనవసతిని దేవస్థానం సమకూరుస్తుంది. వందలాది మంది భక్తులు దీక్షాధారణ చేపట్టారు. ఆలయ ఈవొ బిహెచ్‌వి.రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లును నిర్వహించారు.

## నల్లా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**రాజధాని ప్రతినిధి- అమలాపురం :** అమలాపురం రూరల్ ఇమ్మిడివరప్పాడు మధర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో నల్లా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. నల్లా ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు నల్లా పవన్ సమక్షంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, గ్రామంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లా పవన్‌కు మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమం కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రాపాక విక్టర్ డానియేల్, డాక్టర్ గంధం విశ్వనాథం, రాపాక విజయ్‌కుమార్, సలాది నాగేశ్వరరావు, దేవదాసు శ్రీను, ఎస్.పద్మినికుమారి, వరలక్ష్మి, ఏసుబాబు, కోటేశ్వేరరావు,రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

## కోనసీమలో ఫ్యాషన్ డిజైనర్ చిత్రీకరణ



**రాజధాని ప్రతినిధి-కోనసీమ,జిఎన్.రావ్ :** తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గోదావరి అందాలను తనదైన శైలిలో చిత్రీకరించి చక్కటి హాస్యంతో పాటు ప్రేమ కథతో మూడు దశాబ్దాల క్రితం తెలుగు ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని అందించిన లేడిస్ టైలర్ చిత్రానికి సీక్వెల్‌గా మధుర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ దర్శకుడు వంశీ దర్శకత్వంలో తయారువుతున్న చిత్రం ఫ్యాషన్ డిజైనర్ సన్నాఫ్ లేడిస్‌టైలర్ అనేది దీనికి ట్యాగ్ లైన్. ఈ చిత్రం షూటింగ్ వైనతేయ గోదావరి నదీ తీరం పెదపట్నంలో జరిగింది.

## వినాయకుడు చిత్రం గుర్తింపు ఇచ్చింది : హీరో కృష్ణుడు



**రాజధాని ప్రతినిధి-కోనసీమ,జిఎన్.రావ్ :** వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ఫ్యాషన్ డిజైనర్ సన్నాఫ్ లేడిస్‌టైలర్ ట్యాగ్ లైన్‌తో రూపొందుతున్న చిత్రం షూటింగ్‌లో పాల్గొన్న వినాయకుడు చిత్రం కథానాయకుడు కృష్ణుడు మాట్లాడుతూ ఇప్పటివరకూ 20 చిత్రాల్లో హీరోగా నటించినా వినాయకుడు తనకు గుర్తింపు ఇచ్చిందని అన్నారు. హీరో కమ్ క్యారక్టర్ ఆర్టిస్ట్‌గా పేరుచున్న రాజోలు ప్రాంతానికి చెందిన కృష్ణుడు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ప్రేక్షకులను అలరించే అన్నిరకాల్లో పాత్రల్లో నటించడం ద్వారా వారి మన్ననలు పొందాలన్నదే తన లక్ష్యమన్నారు. ఫ్యాషనర్ డిజైనర్ సన్నాఫ్ లేడిస్‌టైలర్‌లో ఒక విభిన్నమైన పశు వైద్యాధికారి పాత్రలో నటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కుటుంబ, వినోదాత్మక చిత్రాలే లక్ష్యం : సుమంత్ అశ్విన్



**రాజధాని ప్రతినిధి-కోనసీమ,జిఎన్.రావ్ :** వర్ధమాన నటుడు, ప్రముఖ నిర్మాత ఎంఎస్.రాజు తనయుడు సుమంత్ అశ్విన్ వంశీ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఫ్యాషన్ డిజైనర్ సన్నాఫ్ లేడిస్‌టైలర్ షూటింగ్ కోసం మామిడికుదురు విచ్చేశారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటివరకూ 7 సినిమాల్లో హీరోగా నటించానని, సినిమాలు అంటే మక్కువతోనే ఈ రంగంలోకి వచ్చానని అన్నారు. కేరింత, అంతకుముందు-ఆతరువాత, లవర్స్ తదితర చిత్రాల్లో హీరోగా నటించానని అన్నారు. ప్రేక్షకులను ఆకట్టుకునే కుటుంబ కథ, వినోదాన్ని పంచే చిత్రాల్లోనే నటించాలనేది తన లక్ష్యమన్నారు.

## సిద్ధివినాయకుని దేవాలయంలో విద్యార్ధులకు కలముల పంపిణీ

**రాజధానిప్రతినిధి- కోనసీమ, జిఎన్.రావ్ :** తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లిలో ప్రసిద్ధిచెందిన శ్రీసిద్ధివినాయక స్వామివారి ఆలయంలో సరస్వతి యాగం సందర్భంగా సిద్ధివినాయక స్వామివారి పాదాల వద్ద ఉంచిన కలములను 5వ తేది ఆదివారం విద్యార్ధులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లుచేసి విద్యార్ధులకు కలములను అందచేశారు.

## 11 సి.సి. రోడ్లు నిర్మాణానికి నిధుల మంజూరు

**జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ చింతల వెంకటరమణ**



**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం మండలంలోని మూడు గ్రామాలలో 11. సిమెంటు కాంక్రీటు రోడ్లు నిర్మాణానికి రూ.50.95 లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరైనట్లు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ తెలిపారు. మండల కేంద్రం కొయ్యలగూడెంలో 6. సి.సి. రోడ్లకు రూ.19.45 లక్షలు బయ్యనగూడెంలో 4. సి.సి రోడ్లకు రూ.26.50 లక్షలు గవరవరం పంచాయతీ రామన్న గూడెంలో ఒక సి.సి. రోడ్డు నిర్మాణానికి 5 లక్షలు రూపాయలకు మంజూరైనట్లు ఆమె వివరించారు. ఈ నిధులతో 50 శాతం జడ్.పి. నుంచి మిగిలిన 50 శాతం ఉపాధి హామీ పథకం నిధులు జత పరచి మొత్తం రూ.50.95 లక్షలతో సి.సి. రహదారులు నిర్మిస్తారని ఆమె విలేకర్లతో వివరించారు.

## భగవాన్ శ్రీబాలయోగీశ్వరుల ఆశ్రమంలో మహాశివరాత్రి



**రాజధాని ప్రతినిధి - ముమ్మిడివరం :** ముమ్మిడిరం శ్రీబాలయోగీశ్వరుల తపో ఆశ్రమంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈ నెల 24, 25 తేదిల్లో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఓం భగవాన్ శ్రీబాలయోగీశ్వరుల తపో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా 24వ తేది శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 4 గం॥ నుండి శ్రీబాలయోగీశ్వరుల దివ్య సమాధి వద్ద పూజలు, అర్చనలు, మధ్యహ్నం 12 గం॥ నుండి భక్తులకు నారాయణసేవ(అన్న సమారాధన), రాత్రి 8గం॥లకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. 25వ తేది తెల్లవారుజాము 4 నుండి రాత్రి 12గం॥ వరకు దర్శన మండపంపై భగవాన్ శ్రీబాలయోగీశ్వరుల పరబ్రహ్మమూర్తి యొక్క సర్వపాప వినాశకరమైన విగ్రహ దర్శనం, చినబాలయోగీశ్వరుల విగ్రహ, సమాది దర్శనం లభించును. బాలయోగీశ్వరుల తపో మందిరములను దర్శించడానికి వచ్చిన వారికి వారి దివ్య సమాధుల దర్శనం కూడా అన్నిరోజుల్లో లభించనుందని తపో ఆశ్రమ కమిటీవారు తెలిపారు.

## ఇక వారానికి రూ.50 వేలు

**ఆర్‌బీఐ కీలక నిర్ణయం**



**ముంబై :** పొదుపు ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ విషయంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఉన్న పరిమితిని తొలుత పెంచి, ఆ తర్వాత పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు ఆర్బీఐ బుధవారం ప్రకటించింది. పొదుపు ఖాతాల్లో నగదు ఉపసంహరణ పరిధిని ప్రస్తుతం ఉన్న వారానికి రూ.24 వేలు నుంచి రూ.50 వేలకు పెంచుతున్నట్టు వెల్లడించింది. ఈ పెంపు ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానుంది. మార్చి 13 తర్వాత నగదు ఉపసంహరణపై ఎలాంటి ఆంక్షలు ఉండవని వెల్లడించింది. జనవరి 27 నాటికి దేశం మొత్తమ్మీద చలామణీలో ఉన్న నగదు విలువ రూ.9.92 లక్షల కోట్లుగా ఆర్బీఐ లెక్క తేల్చింది. ఇందులో కొత్త రూ.500,రూ.2000 నోట్లు కూడా ఉన్నాయనీ తెలిపింది. కొత్తగా తీసుకొచ్చిన రూ.500, రూ.2000 నోట్లకు నకిలీవి తయారు చేయడం అసాధ్యమని ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ ఎస్.ఎస్.ముంద్ర అన్నారు. ఒక వేళ అలా దొరికిన అవి ఫోటో కాఫీ (జిరాక్స్) లేనని ఆయన అన్నారు. నవంబరు 8 నుంచి నగదు ఉపసంహరణపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఖాతాదారులకు సౌలభ్యం కోసం పరిస్థితులకు అనుగుణంగా రిజర్వు బ్యాంకు తన ఆంక్షలను సడలిస్తూ వస్తున్న సంగతి నేపథ్యంలో తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది.

# నల్లమలకు ముప్పు..!?

## రూ.2.5 కోట్లతో టూరిజం ప్రాజెక్టు



**రాజధాని ప్రతినిధి-కర్నూలు :** నల్లమల అడవుల సహజ సిద్ధ ప్రకృతి సౌందర్యాలు త్వరలో కనుమరుగుకానున్నాయా? పక్షుల కిలకిలారావాలనూ, పచ్చటి పచ్చిక జలజలాపారే సెలయేటి గలగలలూ, ఎలుగుబంట్లు, చిరుతపులి, పులుల గాండ్రిపులు, నక్కల ఊళ్లలూ, సర్రున దూసుకుపోయే పాముల బుసలూ వర్ణించడం అలవికాదే. మానసిక ఉల్లాసానికి, వికాసానికీ అందుబాటులో నిలిచిన నిండైన వేదిక ఇదికాక, అడవుల్లో అభ్యమయే స్వచ్ఛమైన తేనె, తుమ్మజిరుగు, శీకాయి, ఇతర వనమూలికల సంపదతో నల్లమల అలరారుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాలను తాకుతూ సుమారు 10,416 చదరపు కిలోమీటర్ల మేర నల్లమల అడవులు విస్తరించి ఉన్నాయి. చెంచులు, లంబాడీలు ఈ అవడుల మీదనే ఆధారపడి శతాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. మొత్తం విస్తీర్ణంలో 3,568 చదరపు కిలోమీటర్ల మేర వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, పులుల సంరక్షణకు రిజర్వు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రం ఇక్కడనే ఉంది. నల్లమలలో అధిక భాగాన్ని ఇదే ఆక్రమిస్తోంది. అటూఇటూ తిరుగాడుతుండే చిరుతపులుల దర్శనం ఇక్కడ చాల సాధారణ దృశ్యం. ఇవన్నీ పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తాయనే అంచనాతో ప్రతిపాదిత టూరిజం ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం అయితే, అసలు వాస్తవమేమంటంటే... అడవుల్లో ప్రకృతి సంపద దోపిడీకి ప్రభుత్వం ఎంచుకున్న మార్గమే పర్యావరణహిత టూరిజం. టూరిజం పేరిట పర్యాటకులను ఆకర్షిస్తే ఆదాయం నమకూరుతుందంటూ ప్రభుత్వం సమ్మబలకడం. ఈ రూపంలో ఆదాయం కోసమే నల్లమల అడవుల్లో పర్యావరణహిత టూరిజం అభివృద్ధి ప్రణాళికల రచన. దాన్ని అమలు జరిపేందుకు అధికారులను ముఖ్యమంత్రి ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. నల్లమల అడవుల విధ్వంసానికి -పేరు ఏది పెట్టినా-రంగం సిద్ధమైందని తేలిపోతోంది. అధికారి, అనధికార వర్గాల సమాచారం ప్రకారం రూ.2.5కోట్ల వ్యయంతో నల్లమల అటవీ ప్రాంతంలోని బైరుట్ల, పాచర్ల ప్రాంతాల్లో పర్యావరణహిత టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధమైనాయి. ఇందులో భాగంగా బైరుట్లలో రాత్రి బస చేసేందుకు వీలుగా 10 కాటేజీలను నిర్మించనున్నారు. దీనికి అనుబంధంగా ఒక బేస్‌క్యాంపును ఏర్పాటు చేస్తారు. దట్టమైన అడవిలోపల రాత్రి బస చేసేందుకు కాటేజీలను నిర్మించాలనూ ప్రతిపాదన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కలల పథకమంటూ ప్రచారార్భాటం.

ఆత్మకూరు - శ్రీశైలం మార్గంలో బైరుట్ల ఉంది. కర్నూలు జిల్లాలో నంద్యాల-గిద్దలూరు మార్గంలో గిద్దలూరుకు సమీపంలో పాచర్ల ఉంది. ఈ ప్రాంతాల్లో ఏటాశివరాత్రి సందర్భంగా యాత్రికుల సందడితో తిరునాళ్లు అద్భుతంగా జరుగుతుంటాయి. దీంతో తిరునాళ్లు అద్భుతంగా జరుగుతుంటాయి. దీంతో బైరుట్ల వేదికను తమ స్వీయవ్యాపార ప్రయోజనాలకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. బైరుట్ల, పాచర్లల్లో బేస్‌క్యాంపు ఏర్పాటు అదనంగా పర్యాటకులు రాత్రి బస చేసేందుకు రూ.2.5కోట్లను కేటాయించడం జరిగింది. కాగా, స్వదేశ్ దర్శన్ పథకం పేరిట కేంద్ర ప్రభుత్వమూ తమ టూరిజం మంత్రిత్వశాఖ ద్వారా అనువైన ప్రదేశాల్లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి సహకిరస్తున్న సంగతి తెలిసిందే.

## డేటా ఎంట్రీ సిబ్బంది జీతాలకు ఇబ్బంది

**మూడునెలలుగా చెల్లించని విప్రో**

**గువహతి :** గత మూడునెలలుగా జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్‌సి)కి సంబంధించి చేయాల్సిన చెల్లింపులు లేనందున విప్రోలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీతాల చెల్లింపులు జరగడం లేదని అసోం అసెంబ్లీకి రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి చంద్రమోహన్ పాటోవరీ తెలిపారు. అసెంబ్లీలో ఎఐయుడిఎఫ్‌కు చెందిన శాసనసభ్యుడు ఎమిస్యూల్ ఇస్లామ్ అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖిత పూర్వక జవాబిచ్చారు. అసోం ఒప్పందం అమలు ఇన్‌చార్జి అయిన ముఖ్యమంత్రి సర్వానంద సోనోవాల్ తరపున మంత్రి జవాబిస్తూ 2016 నవంబర్, డిసెంబర్, 2017 జనవరి నెలలకు సంబంధించి విప్రోలో పనిచేస్తున్న డీటీపీ ఆపరేటర్లకు వేతనాలు చెల్లింపు నిలిచిపోయిందని చెప్పారు. అయితే ఔట్‌సోర్సింగ్ ద్వారా విప్రోలో ఎంతమంది పనిచేస్తున్నారో, వారికి వేతనాలు ఎప్పుడు అందుతాయో మంత్రి వివరించలేదు. ఎన్ఆర్‌సి అప్‌డేట్ అంశం గురించి సుప్రీంకోర్టు, ఆర్‌జిఐ, హోంమంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఎన్ఆర్‌సి పూర్తి చేయాల్సిన తేదీన నిర్ణయిస్తాయని తెలిపారు. ఎన్ఆర్‌సి పనులు పూర్తయిన తరువాత ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న ఉద్యోగ బాధ్యతల నుంచి మాతృసంస్థలకు ప్రభుత్వోద్యోగులందరూ తరలివెళ్లారని చెప్పారు. ఎన్ఆర్‌సి అప్‌డేట్లకు సంబంధించి అందిన 6.14 కోట్ల పత్రాల్లో 5.73 కోట్ల పత్రాల పరిశీలన పూర్తయిందని అన్నారు. అంతరాష్ట్ర పరిశీలన కోసం 4.18 కోట్ల పత్రాలను వివిధ రాష్ట్రాలకు పంపామని చెప్పారు. వాటిల్లో ఇప్పటి వరకు 73, 183 పత్రాలు మాత్రమే తిరిగి అందాయని పేర్కొన్నారు. అలాగే, రాయార, హైకమిషనర్ కార్యాలయాల ద్వారా విదేశీ మంత్రిత్వ శాఖకు అంతర్జాతీయ పరిశీలన కోసం పంపిన 402 పత్రాల్లో 47 పత్రాల పరిశీలన మాత్రమే పూర్తయిందని చెప్పారు.

## అమరావతిలో అతిరుద్ర యాగం

- ఈ నెల 27 నుంచి మార్చి 9వ తేదీ వరకు నిర్వహణ
- వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారని అంచనా

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమరావతి పుణ్యక్షేత్రం మరో ఆధ్యాత్మిక క్రతువుకు వేదిక కానుంది. ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ 11 రోజుల పాటు అతిరుద్రయాగం తలపెట్టింది. ఆ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కాంతి లాల్ దండేని కలిసి సమకారాన్ని కోరారు. యాగానికి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, సచివాలయంలోని ఉన్నతాధికారులు హాజరవుతారని చెప్పారు. ఈ నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాల్సి ఉందని తెలిపారు. అతిరుద్ర యాగం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా 11 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 27న ప్రారంభమయ్యే యాగం మార్చి 9వ తేదీన ముగుస్తుంది. యాగం నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా పేరున్న వేద పండితులు, స్వామీజీలను ఆహ్వానించనుంది. యాగాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, ప్రజలకు వసతి ఏర్పాట్లు కూడా చేయనుది. దీనిని సహాయ, సహకారాలు అందించాల్సిందిగా సంస్థ ప్రతినిధులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా పథంలో ధన్వంతరి ఫౌండేషన్ ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఆధ్యాత్మిక సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటైంది.

ఐక్యత కోసం సంగ త్వం, బాహ్య, అంతర్గతంగా స్వచ్ఛతంగా ఉండేందుకు సుధత్వం, మమ్ములను నడిపించు అంటూభగవంతుడిని ప్రార్థించేందుకు తమసోమ జ్యోతిర్గమయ అన్న అంశాలను తీసుకుంది. లోగోలోనూ వీటిని ప్రతిబిం బించింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, 20 దేశాల్లో సుమారు 140 లక్షల మంది సభ్యులు ఉన్నారు. గుంటూరు, విజయవాడలోనూ సంస్థకు శాఖలు ఉన్నాయి. లయన్స్ క్లబ్‌తో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. కంప్యూటర్ బేసిక్స్, కుట్టు, స్పోకెన్ ఇంగ్లీషు, నృత్యం , సంగీతం, సంస్కృతి భాష, యోగలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు నిత్య పూజావిధానం, సంధ్యా వందనం, లలిత సహస్రనామ పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందు సేవా కార్యక్రమాలు నిర్వమిస్తో న్నది. వివిధ రంగాల్లో 15 సంస్థలను కూడా ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోంది.

## ఓఎన్‌జీసీపై పర్యావరణ కార్యకర్తల ఆగ్రహం

**రాజధాని కరస్పాండెంట్ :** మానవహక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్) నిజనిర్ధారణ కమిటీ తాజాగా కృష్ణా జిల్లాలో ఓఎన్‌జీసీ తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాలను సందర్శించింది. కేంద్ర పర్యావరణ, అటవీమంత్రిత్వశాఖ నుంచి నిర్ణీత అనుమతులు పొందకుండానే షేల్‌గ్యాస్ తవ్వకం జరుపుతున్నారని నిర్ధారించుకుంది. దీంతో పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి అనుమతులు పొందకుండానే కృష్ణ-గోదావరి బేసిన్లో ఓపెన్‌జీసీ షేల్‌గ్యాస్ తవ్వకాలను జరుపుతుండటంతో పర్యావరణవేత్తలు, పర్యావరణ వేత్తలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా-గోదావరి బేసిన్. గోదావరి తూర్పు-పశ్చిమ జిల్లాల్లో షేల్‌గ్యాస్ తవ్వకాలకు సంబంధించి ఓఎన్‌జీసీ అనుమతుల మంజూరు కోసం ఎదురు చూస్తోంది. దీనిపై హెచ్ఆర్ఎఫ్ (ఆంధ్ర,తెలంగాణ) ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని మండవల్లి ఏరియా, పశ్చిమ గోదావరి జిల్లాలోని అందలూరు ప్రాంతాల్లోని మూడు క్షేత్రాలను ఈనెల 2, 3తేదిల్లో సందర్శించినట్లు తెలిపారు. పర్యావరణ అనుమతులు పొందకుండానే షేల్‌గ్యాస్ తవ్వకాల పనులను ఓఎన్‌జీసీ ప్రారంభించినట్లు గుర్తించినట్లు తెలిపారు. అసలు క్షేత్రాల్లో ప్రవేశానికి కూడా ఓఎన్‌జీసీకి అనుమతుల్లేవు. ఇలా అనుమతుల్లేకుండా తవ్వకాలు జరపడమనేది చట్ట ఉల్లంఘన కిందకే వస్తుందని ఆయన తెలిపారు.

మండవల్లి మండంలోని పుట్లచెరువు పంచాయతీ పరిధిలో మోదుగుమూడి గ్రామం దగ్గర షేల్‌గ్యాస్ తవ్వకాలు జరిపేందుకు అనుమతించాలంటూ ఓఎన్‌జీసీ దరఖాస్తు పెట్టుకుంది. దీంతో పాటుగా కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలంలోని కోమళ్లపూడి గ్రామంలోనూ, పశ్చిమగోదావరి జిల్లాలోని కాళ్ల మండలం కొలనపల్లి, వీరవాసరం మండలంలోని అందలూరు దగ్గర, తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తూరు దగ్గర షేల్‌గ్యాస్ తవ్వకం, వెలికితీసేందుకు ఓఎన్‌జీసీ దరఖాస్తు చేసుకుంది. 2016 నవంబరు 5న మండవల్లిలో ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. 2016 డిసెంబరు 6న భీమవరంలోనూ ఇదే తరహాలో ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. ఈ వేదికల్లో సంబంధిత మంత్రిత్వశాఖ నుంచి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్న ఓఎన్‌జీసీ తీరును పర్యావరణ ప్రియులు, సీపీఐ సహా వివిధ ప్రజాసంఘాల కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. ఓఎన్‌జీసీ చట్ట ఉల్లంఘనను నిరసించారు. కేంద్రపర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందిన తరువాతనే నిర్దేశిత క్షేత్రాల్లో ఓఎన్‌జీసీ షేల్‌గ్యాస్ తవ్వకాలు జరపాలి. దీంతోపాటుగా పర్యావరణ మార్పుల ప్రభావంపైనా సంబంధిత మంత్రిత్వశాఖ అనుమతి తీసుకోవాలి. ఈ అనుమతులు లేకుండానే అందలూరు, మోదుగమూడి గ్రామాల్లోని క్షేత్రాల్లోకి ఓఎన్‌జీసీ అక్రమంగా చొరబడింది. కొన్ని నిర్మాణాలను చేపట్టింది. ఈమొత్తం వ్యవహారమంతా పర్యావరణ చట్టం. ఉల్లంఘనకిందకే వస్తుంది. 1986 పర్యావరణ చట్టం, 2006 ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం నిర్దేశిత రాజ్యాంగబద్ధ సంస్థ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలూ, తవ్వకం సంబంధిత పనులనూ చేపట్టరాదు. ఈ నిబంధనలు తోసిరాజంటూ ప్రతిపాదిత క్షేత్రల్లో నిర్మాణాలు జరపడం ద్వారా ఓఎన్‌జీసీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడింది. చేపట్టిన నిర్మాణాల్లో భూగర్భంలో భారీ పరిమాణంలో పైపుల అమరిక కూడా ఉండటం గమనార్హం. చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన ఓఎన్‌జీసీకి ఇప్పటి వరకు మంజూరైన అనుమతులను కూడా రద్దు చేయాలని హెచ్ఆర్ఎఫ్ డిమాండ్ చేస్తోంది. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీమాండ్ చేస్తోంది. తాగునీరు, ఆహారభద్రతకు పెనుముప్పుగా షేల్‌గ్యాస్ తవ్వకాలు నిలుసాయని ఆందోళన వ్యక్తం చేసింది. రెండవది, షేల్‌గ్యాస్ తవ్వకాలు జరిపిన ప్రదేశాలను సందర్శించిన వారిలో హెచ్ఆర్ఎఫ్ కార్యదర్శి కీష్ణతోపాటుగా కార్యదర్శి ఏ.రవి, కార్యనిర్వాహక సభ్యుడు వై రాజేష్‌లు ఉన్నారు.

## 15 నుంచి అమ్మవారి జాతర మహోత్సవాలు

**రాజధానిప్రతినిధి, ముమ్మిడివరం :** కోనసీమ పరిధి ముమ్మిడివరం ప్రాంతంసిహెచ్.గున్నేపల్లిలో కొలువుతీరి యున్న శ్రీశ్రీశ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 15 నుండి 19వ తేది వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. ఉత్సవాల్లో భాగంగా 19న ఆలయం వద్ద భారీఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. అదే రోజు ఉదయం 11 గంటల నుండి భక్తులకు ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ తెలిపారు.

## కాపు సమాఖ్య మండల అధ్యక్షుడిగా అడపా నియామకం



మండల కాపు సమాఖ్య అధ్యక్షుడుగా సత్యానారాయణకు నియామక పత్రాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం అన్నంరెడ్డి సుబ్బారావు) :** కాపుల సంక్షేమానికి, వారి ఆర్ధికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో అవసరమైన చర్యలు చేపడుతూన్నారని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అన్నారు. కాపులను బి.సి.లుగా గుర్తించటానికి కమిషన్‌ను నియమించారని, వారి ఆర్ధికాభివృద్ధికి కార్య క్రమాలకు వేయి కోట్లు నిధితో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని ఆయన వివరించారు. అఖిల భారత కాపు సమాఖ్య కొయ్యల గూడెం మండల కమిటి అధ్యక్షుడుగా రేపల్లివాడకు చెందిన అడపా సత్యనారాయణ (సత్తిబాబు) నియామిస్తూ సమాఖ్య చైర్మన్ రామానుజయ పంపిన నియామకపులేఖను ఎమ్మెల్యే స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో సత్యనారాణకు అందచేస్తారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గొర్రె వీరభద్రరావు కూడా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులానికి చెందిన నిరుద్యోగులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎ.పి.పబ్లిక్ సర్వీస్ కమిటి పోటీ పరీక్షలకు సిద్ధం కావటానికి కూడా ప్రభుత్వం ఉచితంగా లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎ.పి. మహిళా సహకార ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఆరు కోట్ల రూపాయలు వెచ్చించి పేద కాపు, మహిళలు యువకుల వారి ఆర్ధికాభివృద్ధికి తోడ్పాటు కోసం కుట్టు (వృత్తి) శిక్షణను ఉచితంగా ఇప్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎం.పి.మహిళా సహకారఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎ.ఎం.సి చైర్మన్ పారేపల్లి రామారావు ఎం.పి.పి.అయిన పర్తి చందనశ్రీదేవి జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతలవెంకటరమణ, జి.ఇ.సి. విద్యాసాగర్ మాజీ ఎ.ఏ.ఏ. సత్తి పండు, సోమరాజు ఎం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

## గిరిజనుల రుణాలకు చర్యలు



**రాజధాని ప్రతినిధి,అన్నంరెడ్డి సుబ్బరావు కొయ్యలగూడెం :** మండలంలోని ఏడు మైదాన ప్రాంత గిరిజన గ్రామాలకు చెందిన గిరిజన యువతి, యువకులకు స్వయంసోపాన ఉపాధి పథకంలో రుణాలు ఇప్పించేందుకు చర్యలు చేపడతానని, పోలవరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు హామి ఇచ్చారు. కొయ్యలగూడెం మండలం వంకబోత్తప్ప గూడెం మైదాన ప్రాంత గిరిజన గ్రామం నుంచి మద్రిగూడెం, బిల్లుమిల్లి మైదాన ప్రాంత గిరిజన గ్రామాల మీదుగా కన్నాపురం వరకు గల 7.16 కిలోమిటర్ల గ్రావెల్ రోడ్డును రూ.1.80 కోట్లు ఎస్.టి ఉపప్రణాళిక నిధులతో బి.టి (తారు) రోడ్డుగా అభివృద్ధి పరిచే పనులకు వంకబొత్తప్ప గూడెంలో ఎమ్మెల్యే భూమిపూజచేసి శ్రీకారం చుట్టారు. రహదారిని నాణ్యతతో నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. ఈ బి.టి రహదారి నిర్మాణాలతో సరిపెల్లి, దిప్పకాయలపాడు కన్నాపురం పంచాయతీల మధ్య గిరిజనులకు, రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వంకబోత్తప్పగూడెం మద్రిగూడెం బిల్లిమిల్లి, కిచ్చప్పగూడెం గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు, యువతి యువకులు పెద్దలు అక్కడ ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలను వివరించారు. తమగ్రామాలవారికి ఎస్.టి. స్వయం ఉపాధి పథకంలో ఉపాధి రుణాలు ఒక్కటి కూడా మంజూరు కావడంలేదని వారు ఆయనకు వివరించారు. వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే స్పందించి అందుకు తగిన చర్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. రానున్న రెండున్నర సంవత్సరాలలో మైదాన ప్రాంత గిరిజన గ్రామాల అన్నింటిలోని మొత్తం రహదారులను సి.సి. రోడ్లుగా నిర్మిస్తామని ఆయన వారికి చెప్పారు.

## ట్రంప్-ఈయూ మధ్య పెరుగుతున్న అంతరం

**28 దేశాల దౌత్యవేత్తల సమావేశంలో చర్చ**

**బ్రస్సెల్స్ :** అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం, యూరోపియన్ దేశాల కూటమి మధ్య అంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కూటమిలో సభ్యదేశాల దౌత్యవేత్తలు ఇక్కడ సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌లో సంక్షోభం నుంచి పశ్చిమాసియాలో ఘర్షణల వరకు అనేక ఆందోళన కలిగిస్తున్న అంశాలపైన 28 దేశాల దౌత్యవేత్తలు చర్చించారు. అమెరికా ప్రభుత్వ నేతలతోను ఈ అంశాలపై త్వరలో ముమ్మర చర్చలు జరుపుతామని ఈయూ విదేశాంగవిధానాశాఖ మంత్రి ఫెదరికా మొఘెరినా తెలిపారు. సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పవలసిన అవసరాన్ని చర్చించామన్నారు. ఇటీవల ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో తిరిగి హింస తలెత్తడంపై ఈయూ విదేశాంగమంత్రులు తమ ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రత్యేకించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపైన ఆందోళన వ్యక్తమయ్యిందని అన్నారు. మినిస్క్ ఒప్పందాలను అమలుచేసేందుకు ఈయూ తోడ్పాటును మరింత అధికం చేయడం ఎలా అనే అంశాన్ని చర్చించినట్టు వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఆదేశంపైన ఆంక్షలన విధించటానికి తాము వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. రష్యా ఇంటలిజెన్స్ ఏజెన్సీ అయిన ఒబామా ప్రభుత్వం విధించిన ఆంక్షలను అమెరికా తాజాగా సడలించింది. టెర్రరిస్టులపైన జరిగే పోరాటంలో మాస్కో సహాయకారిగా ఉంటున్నట్లు రుజువు చేస్తున్నట్లయితే రష్యాపైన విధించిన ఇతర ఆంక్షలను కూడా తొలగిస్తామని ట్రంప్ సంకేతాలిచ్చారు. ఏడు ముస్లిం దేశాలనుంచి తమ దేశంలోకి ఎవరినీ అనుమతించబోమని, ఈ నిర్ణయం 90 రోజులపాటు అమలులో ఉంటుందని ట్రంప్ ఇటీవల చేసిన ప్రకటనను కూడా దౌత్యవేత్తల సమావేశం ఖండించింది. ట్రంప్ ప్రకటనకు కోర్టు కళ్లెం వేసిన విషయం తెలిసిందే.

# మూడు దశల్లో అమరావతి లేఅవుట్స్ అభివృద్ధి

**రాజధాని ప్రతినిధి- అమరావతి :**



- మౌలిక వసతుల కల్పనకు రూ. వెయ్యి కోట్ల బాండ్లు జారీ
- రాజధాని సమీక్షలో సీఎం చంద్రబాబు

రాజధాని ప్రాంత అభివృద్ధికి ఇతర వర్గాల్లో ఆదాయం సమకూర్చు కోవాలన్న నిర్ణయంలో భాగంగా తొలివిడతగా రూ.1000 కోట్ల మేరబాండ్లును జారీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చజెండా ఊపారు. రాజధానిలోని భూ సమీకరణ సల్థాల లేఅవుట్స్‌ను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయంచారు. వెలగపూడి సచివాలయంలో సీఎం అధ్యక్షతన జరిగిన ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ 8వ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజధాని నగరంలో మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక సహాయం అందిస్తున్న హడ్కో నుంచి త్వరలో నిధులు విడుదలవుతున్నందువల్ల లే అవుట్స్ అభివృద్ధికి త్వరలో టెండర్లు ఆహ్వానించడానికి సమాయత్తమవుతున్నట్లు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ ముఖ్యమంత్రికి వివరించారు. టెండర్ల ప్రక్రియలో ప్రవేశించడం ద్వారా లిటిగేషన్లు పెట్టి న్యాయస్థానాల ద్వారా అడ్డుకోవాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తంగా వుండాలని సీఎం హెచ్చరించారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు, ప్రస్తుత స్థితిపై సీఆర్‌డీఏ కమిషనర్ ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం అందించిన రూ.1050 కోట్ల నిధుల వినియోగానికి సంబంధించిన యాటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించినట్లు తెలిపారు. అలాగే హడ్కో అందించే రూ.7,500 కోట్ల రుణానికి సంబంధించిన తాజా వివరాలు తెలియజేశారు. ఐఐటీలు, ఐఐఎంలు బిజినెస్ స్కూళ్లు, ఆర్కిటెక్చర్ కళాశాలల విద్యార్థులను ఇంటర్న్‌షిప్ కింద తీసుకొని సీఆర్‌డీఏ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ పూలింగ్ పథకంలో భాగంగా భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం అభివృద్ధి చేసి అందించే ప్రతి ప్లాంటుకు ప్రభుత్వమే స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఖర్చు భరించడానికి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీనికి అవసరమయ్యే అదనపు వ్యయానికి సీఎం ఆమోదం తెలిపారు. స్విస్ ఛాలెంజ్ విధానంలో అమరావతి పరిధిలోని 6.84 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అమరావతి నగర ప్రణాళికపై ఈ సమావేశంలో అధికారలు సీఎంకు ప్రజంటేషన్ అందించారు. రాజధాని ప్రాంతాన్ని 33 సీవరేజ్ జోన్లుగా విభజించినట్లు వారు తెలిపారు. విద్యుత్ సరఫరా లైన్లకు సంబంధించిన ప్రణాళికను కూడా తెలియజేశారు. అంతర్, బాహ్య వలయ రహదారుల అలైన్‌మెంట్ మార్పులు పూర్తి చేసి తుది డిజైన్లను అందించడానికి మూడు మాసాల గడుపు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించారు. అమరావతి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్న ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో కొన్నింటిని వైజాగ్, తిరుపతి నగరాల్లో కూడా పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ మూడు నగరాలను ఎడ్యుకేషన్ హబ్‌లుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు లండన్‌లో జరిగే 6వ వరల్డ్ వాటర్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సమ్మిట్‌కు హాజరుకావాలని తమకు ఆహ్వానం అందిందని సీఆర్‌డీఏ కమిషనర్ తెలియజేయగా వెళ్లడానికి సీఎం అంగీకారం తెలిపారు.

## నాపేరే లక్ష్మీనరసింహన్ : గవర్నర్



**విజయవాడ :** నాపేరులో మొదట ఆడపిల్లే ఉంది.. నా పేరు లక్ష్మీ నరసింహన్.. ఆడపిల్ల పుడితే గర్వంగా భావించండి.. మహిళకు బహురూపాలు ఉన్నాయి.. అని ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహాన్ తెలిపారు. అమరావతిలో నిర్వహిస్తున్న మహిళా పార్లమెంట్ సదస్సుకు ఆయన హాజరయ్యారు. మహిళను గౌరవించడాన్ని మనసా, వాచా, కర్మేణ ఆచరణలో పెట్టాలన్నారు.

## పన్నీర్ సెల్వంపై శశికళ మండిపాటు

**చెన్నై:** అన్నాడీఎంకే మద్దతుదారులు పన్నీర్ చెంతకు చేరుతుండటంతో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి శశికళ సహనం కోల్పోతున్నారు. తాజాగా ఆ రాష్ట్ర విద్యాశాఖమంత్రి పాండ్య రాజన్ సీఎంకు మద్దతు తెలపటంతో ఆమె పన్నీర్ సెల్వంపై విరుచుకుపడ్డారు. అమ్మ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పార్టీలో చీలిక తేవాలని చూస్తున్నాడని ఆరోపించారు. కాగా, పార్టీలోని ఎమ్మెల్యేలు తన వెంటే ఉన్నారని, వెంటనే ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గవర్నర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే.

## అమరావతి నిర్మాణానికి మరో వెయ్యి కోట్లు ఇస్తాం

**ఢిల్లీ :** ఏపీ రాజధాని నిర్మాణానికి ఇప్పటికే రూ.2,500 కోట్లు ఇచ్చామని, తగిన సమయంలో మరో వెయ్యి కోట్ల రూపాయలు అందిస్తామని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి రావ్‌ఇందర్‌జిత్ సింగ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ ఏదైనా నివేదిక రూపొందించిందా? అందులో ఏమేం సిఫార్సులు చేసింది. అంటూ రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. “రెవెన్యూలోటు కింద ఏపీకి ఇప్పటివరకు రూ.3,979.50 కోట్లు ఇచ్చాం. మిగిలిన మొత్తాన్ని వార్షిక వాయిదాల్లో చెల్లిస్తున్నాం. కొత్త రాజధాని నిర్మాణం కోసం ఇప్పటికే రూ. 2,500 కోట్లు ఇచ్చాం. మిగిలిన వెయ్యి కోట్ల రూపాయలను తగిన సమయంలో చెల్లిస్తాం. 2014 ఏప్రిల్ 1 తర్వాత పోలవరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికయ్యే ఖర్చును 100% శాతం కేంద్రమే భరిస్తుంది. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద రూ. 700 కోట్లు ఇచ్చాం. వచ్చే సంవత్సరాల్లో రూ.1,400 కోట్లు చెల్లిస్తాం” అని ఇందర్‌జిత్‌సింగ్ ప్రకటించారు.

## పన్నీర్ సెల్వం సంతకాల ఉద్యమం ప్రారంభం

**చెన్నై :** పొయెస్ గార్డెన్‌లోని వేద నిలయంను ‘అమ్మ’ జయలలిత స్మారక కేంద్రంగా మార్చేందుకు తాత్కాలిక ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నారు. తాజాగా ఆయన దీనికి మద్దతుగా సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు. జయలలిత వేద నిలయంలో నివసించేవారన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ భవనం శశికళ ఉంటున్నారు. వేద నిలయాన్ని స్మారక కేంద్రంగా మార్చాలన్న తన ఉద్దేశానికి మద్దతుగా సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు పన్నీర్ సెల్వం స్వల్ప వ్యవధి సమావేశాన్ని నిర్వహించారు. పన్నీర్ సెల్వంకు మద్దతిస్తున్నవారంతా ఆయన నివాసానికి వస్తున్నారు. వీరంతా వేద నిలయాన్ని ‘అమ్మ’ జయలలిత స్మారక కేంద్రంగా మార్చాలన్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ సంతకాలు చేస్తున్నారు.

# ముంచుకొస్తున్న ముప్పు

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో అణు రియాక్టరు నిర్మాణ సన్నాహాలు ఊపందుకున్నాయి. ఇది తమిళనాడులో ఇటీవలె ప్రారంభమైన కుదంకుళం అణు రియాక్టరు సామర్థ్యానికి రెట్టింపు సామర్థ్యం కలిగినదిగా అభిజ్ఞవర్గాల సమాచారం. అణు రియాక్టరు ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వమే లేవనెత్తింది. దీని నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ గోప్యతను పాటిస్తున్న తీరు జనంలో ఉత్కంఠతో కూడిన భయాన్ని కలిగిస్తోంది. ప్లాంటు పనులు అత్యంత గోప్యంగా జరుగుతున్నాయి. గత ఆరు నెలలుగా పెదవి విప్పని అధికార యంత్రాంగం కర్మాగార నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పనులను చాపకింద నీరు పాకిన చందంగా చక్కబెడుతున్నారు. రాజకీయ జోక్యం ఆటంకాలు రేపుతుందనే భయంతో ప్లాంటు పనుల్లో సంబంధాలున్న అధికారులూ దీని విషయంపై మాట్లాడేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆనోటా ఈనోటా వినవస్తున్న సమాచారం ప్రాతిపదికగా ఈ ప్రాంత ప్రజల్లో మాత్రం భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. జపాన్‌లోని ఫుకుషిమ అణు రియాక్టరు ప్రమాద ఘటనపై మీడియా కథనాలను ఆకళింపు చేసుకున్న వారంతా ఇప్పుడు వెల్లడవుతున్న ఆందోళనల్లో భాగస్వాములవుతున్నారు. అన్నిటి కన్నా ఎక్కువగా కోస్తా తీర పచ్చటి సోయగాలు కనుమరుగవుతాయనే ఆందోళన అత్యధిక సంఖ్యాకుల నుంచి ఎదురవుతోంది. రెండవది ఇక్కడి ప్రశాంత జీవనానికి ముప్పువాటిల్లుతుందనే భీతి ఎక్కువ మందిలో ఉంది. ప్రతిపాదిత అణు రియాక్టరు నిర్మాణం జరిగి అణు విద్యుదుత్పత్తి ప్రారంభించడమంటూ జరిగితే కర్మాగారం నుంచి వెలువడే అణుధార్మిక వ్యర్థాల ముప్పుపైనే అధికభాగం భయాందోళనలు కేంద్రీకృతమైనాయి. దీని నిర్మాణాన్ని నిరసిస్తూ గత ఏడాదిగా చిన్నా చితకా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రంగంలోని నిపుణుల అంచనా ప్రకారం కర్మాగారం నిర్మాణ పనులు సవ్యంగా జరిగితే సుమారు ఆరు లేదా ఏడు సంవత్సరాల్లో కర్మాగారం నిర్మాణం ముగుస్తుంది అణు విద్యుదుత్పత్తికి సిద్ధమవుతుంది. ప్రతిపాదిత కర్మాగారాన్ని కావలికి సమీపంలో చేపట్టాలనేది సంబంధిత వర్గాల యో,నగా తెలుస్తోంది. ఇదే ఖాయమైతే కావలికి చుట్టు పక్కల సుమారుగా 170కి.మీ. విస్తరించిన ప్రాంతం మొత్తం అణు రియాక్టరు ప్రభావానికి లోనవుతుంది. అణు రియాక్టరు నుంచి వెలువడే అణుధార్మిక వ్యర్థాలు సమస్త జీవరాశులపైనా ప్రతికూలం ప్రభావం చూపుతుందని నిపుణులు మెచ్చరిస్తున్నారు. ఈ ముప్పును తప్పుకునేందుకు సంబంధిత వర్గాలు ఏరకమైన చర్యలు తీసుకుంటున్న దాఖాలాలు లేవు. ఈ పరిస్థితి మరింత భయానక వాతావరణాన్ని రేపుతోంది. దీనిపై సంబంధిత రైతుల్లో వ్యక్తమవుతున్న భయాలను పట్టించుకున్న పక్షం కనిపించడం లేదు. జపాన్ తరహా ప్రమాదం వాటిల్లితే కర్మాగార పరిధి విస్తరించిన 170 కి.మీ మేరా ఊళ్లకు ఊళ్లను ఖాళీ చేసి వెళ్లాల్సివస్తుందనే భయాన్ని తీర్చే ఏ ప్రత్నమూ ఇంత వరకు జరగలేదు. ప్రతిపాదిత రియాక్టరు పనులు మాత్రం మూడో కంటికి తెలియనంతగా కొనసాగుతున్న వైనం తాజా ఆందోళనలకు వేదికగా నిలుస్తోంది.

# వెలాంకణితో సమానంగా గుణదల దేవాలయ అభివృద్ధి

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** గుణదల మేరీమాత పుణ్యక్షేత్రాన్ని తమిళనాడులోని వెలాంకణి చర్చితో సమానంగా అభివృద్ధి చేయటానికి సమాయత్త మవుతున్నారు. లక్షల మంది భక్తులు మేరీ మాతను దర్శించి దీవెనలు అందుకుంటున్నారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో గుణదల మేరీమాత ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు కాథలిక్ బిషప్ తేలగంటి జోసఫ్ రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా గుడి పుజారులు బిషప్ రాజారావుతో కలసి వాటికన్ నగరంలోని సెయింట్ ఫీటర్స్ బెసిలికా సందర్శించనున్నారు. ఈ బృందం తమిళనాడులోని వెలాంకణి చర్చి, సెయింట్ పీటర్స్ చర్చ్, పోర్చుగల్‌లోని లేడిఫాతిమా చర్చి ఫ్రాన్స్‌లోని లార్ట్ చర్చీలను సందర్శించి, అక్కడి ప్రార్థనామందిరాలను, భక్తుల రద్దీని, రవాణా సదుపాయాలు, నివాస వసతులు, పండుగలలో ప్రత్యేక ప్రార్థనలు మొదలైనవి పరిశీలించనున్నారు.

**వాటికన్ బృందం**

ప్రపంచంలోని ప్రఖ్యాతి దేవాలయాలను సందర్శించిన తరువాత, రెక్టార్లు, ఫాదర్లు, మోన్‌సిగ్‌నార్స్, పూజారులు కలసి గుణదల పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయటానికి ప్రణాళిక తయారు చేస్తారు. ఈ ప్రణాళిక అమెదంకోసం వాటికన్ పంపిస్తామని దేవాలయ రెక్టర్ ఏలేటి విలియం జయరాజు తెలిపారు. తరువాత వాటికన్ నుండి ఒక బృందం వచ్చి గుణదల దేవాలయం మరింత అభివృద్ధి చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారని జయరాజు తెలిపారు. కృష్ణా క్యాథలిక్ యూనిట్ క్రింద 1600 దేవాలయాలు ఉండగా, కొన్నింటికి వ్యవసాయభూములు ఉన్నాయని, వాటిని ల్యాండ్ కమిటి పర్యవేక్షిస్తుందని బిషన్ రాజారావు తెలిపారు. మేరిమాతా విగ్రహాన్ని అప్పటి సెయింట్ జోసఫ్ రెక్టార్ అయిన అర్లాటి స్వామి 1925 ఫిబ్రవరి11 గుణదల కొండ గుహపై ప్రతిష్టించారు. తరువాత ఈ పుణ్యక్షేత్రాన్ని గుణదల మేరీ మాతా పుణ్యక్షేత్రంగా నామకరణ చేసిన క్యాథలిక్ బిషప్‌లు దీనిని అభివృద్ధి చేసారు.

# ప్రజలు ఓటేసింది జయకు... ఆమె కుటుంబీకులను కాదు : స్టాలిన్



**చెన్నై :** తమిళనాడు రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. రోజుకో పరిణామం చోటుచేసే కుంటోంది. తాజాగా సీఎం పదవికి పన్నీర్‌సెల్వం రాజీనామా చేయడం, మాజీ సీఎం ముఖ్యమంత్రి జయలలితకు అత్యంత సన్నిహితురాలైన శశికళ ఆ పీఠాన్ని అధిష్టించే పరిస్థితులు నెలకొనడం అంతా చకచకా జరిగిపోతున్నాయి. దీనిపై ప్రతిపక్ష డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంకే స్టాలిన్ ఘాటుగా స్పందించారు. ప్రజలు కోరుకున్నది జయ ప్రభుత్వాన్ని గానీ ఆమె కుటుంబసభ్యుల నాయకత్వాన్ని కాదని, ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వాన్ని చట్టబద్ధంగా ఎన్నికైనదిగా పరిగణించిలేమని అన్నారు. ఆయన వ్యాఖ్యలు కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా తోస్తున్నాయి. గతేడాదిలో అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే డీఎంకేకి ఓట్లు పడేవన్న అనవసర ప్రశ్నలను స్టాలిన్ కొట్టిపారేశారు. పార్టీలో తన నాయకత్వానికి ఎలాంటి ఆటంకాలు లేవని స్పష్టం చేశారు. జయలలిత మరణానంతరం ఎఐఏడీఎంకేలో చీలికలపై స్టాలిన్ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల ప్రభావం పాలన యంత్రాంగంపై పడరాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న స్థితిలో అది ప్రజలు ఎనుకున్న ప్రభుత్వంగా పరిగణించలేమని స్టాలిన్ అన్నారు.‘2016 మేలో జయలలిత నేతృత్వంలోని ప్రభుత్వానికి ప్రజలు ఓట్లు వేశారు గానీ ఒ. పన్నీర్‌సెల్వం లేదా ఆమె కుటుంబానికి చెందిన ఏ ఇతర వ్యక్తులతో కాదు’ అని స్టాలిన్ పీటీఐ ఇంటర్వ్యూలో తెలిపారు. ఎఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి వీకే శశికళ త్వరలో సీఎం పగ్గాలు చేపట్టనున్నట్టు వార్తలు హోరెత్తుతుండటంతో ఆయన స్పందించారు. ఈ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉండదన్నారు. కేబినేట్ ఒక రకంగా ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు మరోరకంగా మాట్లాడుతున్నారని, ఈ ప్రభుత్వం కూలడం ఖాయమన్నారు. బాధ్యతాయుతమైన పార్టీగా తాజా పరిణామాలపై డీఎంకే నిశిత నిఘా ఉంచిందని, తాము తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజాస్వామ్య పరిధిలోనే ఉంటాయని స్టాలిన్ అన్నారు.

## ఘనంగా ముగిసిన గుణదల మాత ఉత్సవాలు

**తెలుగు రాష్ట్రాలతోపాటు ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు**

**విజయవాడ, గుణదల :** రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఈశాన్య ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మరియమాత స్వరూపం వద్ద, కొండ శిఖరాన క్రీస్తు శిలువ వద్ద కొబ్బరికాయలు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. గుణదల ప్రేయర్ టీమ్ వారి భక్తి కీర్తనలు ఆహూతులను భక్తి తన్మయత్వంలో ముంచాయి.

**భారీగా అన్నదానం**

సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పుణ్యక్షేత్రం ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన అన్నప్రసాద వితరణ జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదం స్వీకరించారు. బనిగండ్లపాడు బృందం చేసిన కోలాట ప్రదర్శనను ఫాదర్ టీ అగస్టీన్ పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను పరవశింపచేశాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా నిర్వహించిన కార్యక్రమాలను చిన్నా పెద్ద ఉత్సాహంగా తిలకించారు. భక్తులు భారీగా రావడంతో కొబ్బరికాయ ధరలు సైజును బట్టి 15 నుంచి 30 వరకు పలికాయి. అలాగే క్యాండిల్స్ పది నుంచి 50 రూపాయల వరకు అమ్మారు.

**మాస్కులతో విధులు**

పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులు తదితర సిబ్బంది మాస్కులను ధరించి విధులను నిర్వహించారు. అలాగే దర్శనానికి వచ్చిన భక్తులు సైతం కొంతమంది మాస్కులతోనే పూజలు చేశారు.

**కనులపండువగా తిరు ప్రదక్షిణ**

గుణదలమాత తిరు ప్రదక్షిణ ఘనంగా సాగింది. పూలతో అలంకరించిన పల్లకీలో మరియమాతను ఉంచి పురవీధుల్లో మేళతాళాలు, డప్పువాయిద్యాలు, కోలాట నృత్యాలు, భక్తి ప్రార్థనల నడుమ ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని నెహ్రూ, కార్పొరేటర్ బొప్పన భవకుమార్ పల్లకీ మోశారు. కార్యక్రమంలో రెక్టర్ ఎం.చిన్నప్ప, పెద్ద సంఖ్యలో గురువులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోజాను అరెస్ట్ చేయడం అక్రమం : వైసీపీ

**గన్నవరం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్‌కె రోజాను అరెస్ట్ చేయడం అక్రమమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొలుసు పార్థసారథి అన్నారు. విజయవాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజాను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మహిళా పార్లమెంటేరియన్ల సదస్సుకు వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజాను ఆహ్వానించి గన్నవరం ఎయిర్ పోర్టులోనే పోలీసులు నిర్బంధించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ తీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రోజాను ప్రభుత్వమే కిడ్నాప్ చేసిందని మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఆమెకు ఏమైనా జరిగితే పోలీసులు, సీఎం చంద్రబాబుదే బాధ్యత వహించాల న్నారు. మహిళా సదస్సుకు ఓ మహిళా ఎమ్మెల్యేను ఆహ్వానించి అడ్డుకోవడం దారుణమన్నారు. రోజా నిర్బంధం మహిళా లోకంపై దాడి అని వెల్లంపల్లి అభివర్ణించారు.

## మేరీమాత తిరునాళ్ల శోభ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** గుణదల మేరీమాత తిరునాళ్లకు సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు మేరీమాత ఆలయంతో పాటు కొండపైన గుహలు అందంగా అలంకరించారు. గుణదల కొండ మొత్తాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. జరిగిన నవదిన ప్రార్థనలకు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## రైతులను రోడ్డెక్కనీకండి

**నిపుణుల కమిటీని నిలదీసిన రాజధాని రైతులు**

**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** రాజధానిలో గ్రామ కంఠాల విషయంలో అశ్రద్ధ వహిస్తున్నారంటూ తుళ్ళూరు రైతులు మండిపడ్డారు. తుళ్ళూరులోని భూ సేకరణపై నిపుణుల కమిటీ సమావేశం నిర్వహించారు. రైతుల అభ్యంతరాలు, సూచనలు తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా రైతుల అభ్యంతరాలు, సూచనలు తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూమిలిచ్చిన రైతులకే మీరు లాండ్ ఎక్విజేషన్ నోటీసులు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. రైతులు రోడ్డెక్కే వరకు తీసుకు రావద్దని హెచ్చరించారు. తమ భూమిలిచ్చిందే కాకుండా గ్రామ కంఠాల్లో ఉన్న స్థలాలను వదులుకోవాలా..అని ప్రశ్నించారు. రోడ్డు కింద ఇళ్లు పోతున్న వారికి ప్యాకేజీ విషయంలో కచ్చితమైన హామీనివ్వలేదన్నారు. సెంటుకు రెండు సెంట్లు, నిర్మాణానికి అయిన ఖర్చు ప్రస్తుతం పోల్చుకుంటే ఎంత అవుతుందో దానికి మూడింతలు కలిపి ఇవ్వాలని నిపుణులు కమిటీకి రైతులు సూచించారు. రైతులు విన్నవించిన సమస్యలు, అభ్యంతరాలను నమోదు చేసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని నిపుణుల కమిటీ చైర్మన్ వీర రాఘవయ్య తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, కేఈ సాధన, నిపుణుల కమిటీ సభ్యులు వీరభద్రయ్య, త్రిమూర్తులు, తుళ్ళూరు రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల అధ్యక్షునిగా మురళీకృష్ణ



**రాజధాని ప్రతినిధి,అమరావతి:** రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘ ఆ్యధ్యక్షునిగా వి.మురళీక ష్ణ ఎన్నికయ్యారు. గురువారం ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో ఆయన 229 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 1,268 మంది ఓటర్లుండగా.. 1,183 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో మురళీక ష్ణకు 706 ఓట్లురాగా.. ప్రత్యర్థి వెంకట్రామిరెడ్డికి 477 ఓట్లు లభించాయి. ప్రధాన కార్యదర్శిగా జి.రామక ష్ణ, ఉపాధ్యక్షునిగా ఎస్.రమణయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఇందిరారాణి, అదనపు కార్యదర్శిగా ఐపీఐ నాయుడు, సంయుక్త కార్యదర్శిగా ఎన్.ప్రసాద్, మహిళా సంయుక్త కార్యదర్శిగా వి.సూర్యకుమారి, స్పోర్ట్స్ జాయింట్ సెక్రటరీగా ఎన్ఎస్ పవన్‌కుమార్, కోశాధికారిగా బి.రామ్‌గోపాల్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఆర్ఎంజే నాయక్ వ్యవహరించారు. అధ్యక్షునిగా ఎన్నికైన మురళీక ష్ణకు పలువురు ఉద్యోగులు పూలమాలలేసి అభినందనలు తెలియజేశారు. కాగా మురళీకృష్ణ అధికారతెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థి, ఉద్యోగసంఘాలు తమ సమస్యలపై పోరాడటానికి స్వతంత్రంగా పోటీచేస్తారు. అయితే ఈ సారి ఇక్కడ కూడా అధికార ప్రతిపక్షం బలపరచిన అభ్యర్థులే పోటీ పడ్డారు. ఎన్నికైన మురళీకృష్ణ అమరావతిలో ఉద్యోగులకు స్థలాలు కేటాయింపు అంశంతో సునాయాసంగా విజయం సాధించారు.

## 1,200 మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర

**ఆందోళనకు దిగిన మత్స్యకారులు**

**రాజధాని ప్రతినిధి ,(తాడేపల్లి) :** కొండవీటి వాగు నీటి మళ్లింపుతో కృష్ణానది వెంబడి ఉన్న మత్స్యకారులను వెళ్లగొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కృష్ణానదిలో చేపలను నమ్ముకుని ఉద్దండరాయునిపాలెం, వెంకటపాలెం, అబ్బురాజుపాలెం, పోలకంపాడు, తాడేపల్లి, ఉండవల్లి, సీతానగరం, మహానాడు ప్రాంతాల్లో మత్స్యకార కుటుంబాలు ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నాయి. అమరాతిని రాజధానిగా ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి నివాసం పేరుతో కృష్ణా కరకట్ట నుంచి కొన్ని మత్స్యకార కుటుంబాలను వెళ్లగొట్టగా..తాజాగా కొండవీటి వాగు నీటి మళ్లింపు పేరుతో మరో 1,200 కుటుంబాలకు నిలువనీడ లేకుండా చేయబోతోంది. ప్రతి మూడేళ్లకు ఒకసారి కొండవీటి వాగుకు వచ్చే వరద నీటిని లిఫ్ట్ ద్వారా మళ్లించాలని ప్రభుత్వం ప్రణాళిక రచించింది. ఇందుకోసం రూ.240 కోట్లు వెచ్చిస్తోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి ఎగువ ప్రాంతం వద్ద ఉన్న ‘0’ పాయింట్ సమీపంలో కృష్ణా నదిలో నీటిని కలపాలని నిర్ణయించింది. ఇందుకోసం మత్స్యకారులను అక్కడ్నుంచి పూర్తిగా వెళ్లగొట్టాలనుకుంటోంది. ఈ విషయం తెలుసుకున్న వందలాది మంది మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రకాశం బ్యారేజీ నుంచి తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు 16 మందిని అదుపులోకి తీసుకొని బైండోవర్ నమోదు చేశారు.

**నీటి మళ్లింపునకు మరో మార్గం ఉన్నా...**

కానీ మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ వరద నీటి మళ్లింపునకు గత ప్రభుత్వాలు పలు ప్రణాళికలు రచించి, పనులు కూడా మొదలుపెట్టాయి. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హయాంలో కొండవీటి వాగు వరద నీటిని బకింగ్‌హాం కెనాల్ నుంచి సీతానగరం దిగువ ప్రాంతంలోని కృష్ణా నదిలో కలపాలని నిర్ణయించారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ ప్రయత్నానికి బ్రేక్ పడింది. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక ముంపు గ్రామాల ప్రజలు వెళ్లి ఆయన్ని కలిశారు. దీంతో కొండవీటి వాగును బకింగ్‌హాం కెనాల్ నుంచి దుగ్గిరాల మీదుగా కొమ్మునూరు కాలువలో కలిపి ఆ నీటిని వ్యవసాయానికి వినియోగించాలని భావించారు. మిగిలిన నీటిని మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా. కృష్ణానదిలో కలిపేలా చర్యలు తీసుకోవాలని అప్పటి అధికారులకు వైఎస్సార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు చర్యలు కూడా ప్రారంభించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అకాల మరణంతో పనులు ఆగిపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ సర్కార్.. వైఎస్సార్ హయాంలో రూపొందించినప్రణాళికలను పక్కనపెట్టి కొత్త ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఈ చర్యలను ప్రభుత్వ వైఖరి మారకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమని ప్రకటించారు.

## మహిళా సాధికారత వంశంలో ఉంది

**నారా బ్రాహ్మణి**

**అమరావతి :** జాతీయ మహిళా పార్లమెంటు సదస్సులో పాల్గొనడం సంతోషంగా ఉందని నారా బ్రాహ్మణి అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ సదస్సులో చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. తల్లి పేరును తన పేరుకు ముందు చేర్చుకున్న గొప్ప రాజు గౌతమిపుత్ర శాతకర్ణి అని.. ఆయన పాలించిన అమరావతి ప్రాంతంలో మహిళా సదస్సు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ వచ్చాక రాజకీయాల్లో మహిళలకు ప్రాధాన్యత పెరిగిందని.. మహిళలకు విద్య ఆవశ్యకతను ఎన్టీఆర్ గుర్తించారన్నారు.మహిళా సాధికారత అనేది కుటుంబం నుంచే ప్రారంభం కావాలని.. అది తమ కుటుంబంలో ఉందని బ్రాహ్మణి పేర్కొన్నారు.




# నేతాజీ మెచ్చిన డ్రైవర్



కల్నల్ షేక్ నిజాముద్దీన్ కాళ్లకు నమస్కరిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ (ఫైల్)





నిజాముద్దీన్ భార్యషేక్ హాబీబున్నీసా

## నిజాముద్దీన్ మృతి

**విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ ప్రమాణించలేదని, దానిలో కెప్టెన్ ఇక్రాం, లాల్‌సింగ్, బెంగాలి సైనికుడు, మరో మహిళ మాత్రమే ఉన్నారని, వీరంతా ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు కాగా మరో ఇరువురు జపాన్‌వారని నిజాముద్దీన్ పేర్కొన్నారు. తాను కూడా నేతాజీ వెంట వస్తానని చెప్పగా వద్దంటూ త్వరలోనే మనం స్వతంత్ర్య భారత్‌లో కలుసుకుందామని చెప్పారన్నారు.**

దేశం కోసం త్యాగాలు చేసిన ఎందరో మహానుభావులు అజ్ఞాతంలో మిగిలిపోయారు. అలాంటి వారిలో నేతాజీ కారు డ్రైవర్ నిజాముద్దీన్ ఒకరు. 'ఈ రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉండి ఉంటే భారత విభజన జరిగి ఉండేది కాదు...నేను ఏం కోల్పోయాను... ఏం సాధించాను అనేది తేల్చుకోలేకున్నారు' అంటూ బాధాతప్త హృదయాన్ని ప్రజల ముందుంచిన భారత యోధుడు కల్నల్ షేక్ నిజాముద్దీన్. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆజంఘడ్ జిల్లా ముబారక్‌పూర్ ప్రాంతానికి ధక్వా గ్రామంలో 1900లో ఆయన జన్మించారు. తండ్రి షేక్ ఇమాం బ్రతుకుదెరువు కోసం రంగూన్ వెళ్లి క్యాంటీన్ నడుపుతూ వ్యాపారంలో స్థిరపడ్డారు. 1924లో షేక్ నిజాముద్దీన్ సింగపూర్‌లో ఉంటున్న తండ్రి వద్దకు వెళ్ళి తండ్రికి వ్యాపారంలో సహాయపడ సాగారు. భారతీయ సంతతికి చెందిన బర్మాలో స్థిరపడిన కుటుంబానికి చెందిన షేక్ హాబీబున్నీసాను కల్నల్ నిజాముద్దీన్ రంగూన్‌లో వివాహమాడారు.

1943 ఆరంభంలో తండ్రికి తెలియనివ్వకుండా షేక్ నిజాముద్దీన్ బ్రిటిష్ భారత సైన్యంలో చేరారు. బ్రిటిష్ భారత సైన్యం లోని ఒక ఆంగ్లేయ సైనికాధికారి తన సహచరులతో, భారతీయ సైనికులు చచ్చినా పర్వాలేదు, ( Food and force) చేరవేసే గాడిదలను మాత్రం చావనివ్వకండి, అనడం విన్న నిజాముద్దీన్ ఆగ్రహంతో ఆ అధికారిని తుపాకితో కాల్చి చంపారు. అ నేరంనుండి తప్పించుకోడానికి ఆయన సింగపూర్ పారిపోయారు.

1943లో సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరారు. ఆయన గుర్తింపు బయటపడకుండా ఉండేందుకు జాతీయ సైన్యం దస్తావేజులుల్లో తన పేరును షేక్ సైపుద్దీన్‌గా మార్చు కున్నారు. భారతీ జాతీయ సైన్యంలో ఆయన నిబద్ధత, కార్యదక్షత గమనించిన సుభాష్ ఆయనను తన వాహనచోదకుడిగా నియమించు కున్నారు. నేతాజీ వాడుతున్న 12 సిలిండర్ల వాహనాన్ని షేక్ నిజాముద్దీన్ నడపుతూ, ఆ తరువాత అంగరక్షక్షుడిగా, వ్యక్తిగత సహాయకునిగా నియుక్తులయ్యారు. సుభాష్ అంగరక్షక్షుడిగా నిజాముద్దీన్ అసమాన్య సేవలందించారు.

1943లో బర్మా యుద్ధక్షేత్రంలో బ్రిటిష్ సైన్యాలతో పోరాడు తుండగా, చెట్ల పొదల నుండి ఒక తుపాకి గొట్టం సుభాష్‌కు గురిపెట్టబడి ఉండడాన్ని షేక్ నిజాముద్దీన్ గమనించి, తక్షణమే నేతాజీ ముందుకు దూకి ఆయనకు అడ్డుగా నిలిచారు. ఈలోగా శత్రువు తుపాకి పేల్చడంతో మూడు బులెట్లు షేక్ నిజాముద్దీన్‌ను గాయపర్చాయి. ఆయన శరీరంలోని బులెట్లు కెప్టెన్ లక్ష్మీ సెహగల్ తొలగించారు. అప్పటినుంచి నేతాజీ సుభాఫ్ చంద్రబోస్ తనను 'కల్నల్ బులెట్లు షేక్ నిజాముద్దీన్' గా పిలిచేవారని ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రపంచ సంగ్రామంలో జపాన్ ఓటమి వలన అజాద్ హింద్ ఫౌజ్ కూడా వెనక్కు మళ్ళగా 1945 ఆగస్టు16లో సింగపూర్ వరకు నిజాముద్దీన్ సుభాష్ చంద్రబోస్ వెంట ఉన్నారు. ఆ తరువాత 1945 ఆగస్టు 19న జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ కన్నుమూ శారడాన్ని నిజాముద్దీన్ ఏమాత్రం విశ్వసించడంలేదు. సుభాష్ మరణించారని చెబుతున్న ఆగస్టు 19 నాటి విమాన ప్రమాదం తరువాత మూడు–నాలుగు నెలలకు బర్మా–థాయిలాండ్ సరిహద్దుల్లో గల సితంగ్‌పూర్ నది తీరాన స్వయంగా నేతాజీని తాను విడిచి పెట్టానని కల్నల్ షేక్ నిజాముద్దీన్ అంటున్నారు. అటువంటప్పుడు నేతాజీ విమాన ప్రమాదం కథనం ఎలా నిజం కాగలదని ఆయన ప్రశ్నిస్తున్నారు.విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ ప్రమాణించ లేదని, దానిలో కెప్టెన్ ఇక్రాం, లాల్‌సింగ్, మరోక బెంగాలి సైనికుడు, మరో మహిళ మాత్రమే ఉన్నారని, వీరంతా ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు కాగా మరో ఇరువురు జపాన్‌వారని నిజాముద్దీన్ పేర్కొన్నారు. ఆరోజున తాను కూడా నేతాజీ వెంట వస్తానని చెప్పగా వద్దంటూ త్వరలోనే మనం స్వతంత్ర్య భారత్‌లో కలుసుకుందామని చెప్పారన్నారు. ఆ తరువాత మళ్ళీ తాను ఎన్నడూ నేతాజీ చూడలేదని కల్నర్ షేక్ నిజాముద్దీన్ వెల్లడించారు.

1950 వరకు బర్మాలో గడిచిన కల్నర్ షేక్ నిజాముద్దీన్ 1969 జూన్ 5న భారత్‌లోని స్వగ్రామం ధక్వా చేరుకుని సామాన్య వ్యక్తి బ్రతుకుదెరువు ఆరంభించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ యోధుడు చాలాకాలం వరకు అపరిచిత వ్యక్తిగా ఉండిపోయారు. ఆ తరువాత 1971లో సుభాష్ చంద్రబోస్ సన్నిహిత సహచరుడు శ్రీ యస్.వి.స్వామిని ఆయన వారణాసిలో కలవటం జరిగిందని, ఆ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ 'గుంనామ్ బాబా'గా ఉత్తరప్రదేశ్ లోని ఫైజాబాద్‌లో సజీవంగా ఉన్నారని తనకు చెప్పారని కల్నల్ నిజాముద్దీన్ అంటున్నారు. ఈ విషయాలు వెల్లడిస్తే సుభాష్‌కు ప్రమాదమని భావించి తాను మిన్నకుండిపోయానని అన్నారు.

చివరకు 2001లో ఆయన మూడవ కుమారుడు షేక్ మహమ్మద్ అక్రం ప్రోద్భలంతో భారత జాతీయ సైన్యంలో తన పాత్రను తొలిసారిగా వెల్లడిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుని గుర్తింపు కలుగజేయాలంటూ భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ఆ అభ్యర్ధనకు మేరకు పన్నెండు ఏండ్ల తరువాత స్పందించిన ప్రభుత్వం 2013లో సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆజంఘడ్ జిల్లా యంత్రాంగం ద్వారా కల్నల్ నిజాముద్దీన్‌ను స్వాతంత్ర్య సమర యోధునిగా గుర్తిస్తూ ఘనంగా సత్కరించింది. ఆ తరువాత నుండి పలు ప్రచారసాధనాలు రంగంలోకి దిగటంతో ఒకవైపు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యం, మరోవైపున భారత జాతీయ సైన్యంలో కల్నల్ షేక్ నిజాముద్దీన్ పాత్రకు సంబంధించిన విశేషాలు వెలుగులోకి వచ్చాయి.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆజాంఘర్ జిల్లా బలియారిగంజ్ ప్రాంతా నికి చెందిన ఇస్లాంపురలో నివశిస్తున్న కల్నల్ నిజాముద్దీన్ శత వసంతాలు పూర్తి చేసుకున్న భార్య షేక్ షేక్ హాబీబున్నీసా, ఏడుగురు సంతానంతో హాయిగా గడుపుతూ 2017 ఫిబ్రవరి 6న,మృతిచెందారు.

– సయ్యద్ నశీర్ అహమ్మద్

( 94402 41727)

# వెనక్కి తగ్గను... ఒప్పుకోం....





అమెరికా అధ్యక్షుడికి అక్కడి కోర్టులకు మధ్య హెూరాహెూరీ పోరాటం జరుగుతోంది. ఎన్నికల వాగ్ధానాల మేరకు ముస్లిం దేశాల శరణార్ధులను నిరోధిస్తానని ట్రంప్ భీష్మించుకుంటే.. వలసల దేశంగా పేరుపడ్డ అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని, మానవహక్కులను పరిరక్షిస్తామంటూ అక్కడి ఫెడరల్ కోర్టులు తమ తీర్పుల ద్వారా నొక్కి చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌కు మరో షాక్ తగిలింది.

అమెరికాలోకి ఏడు ముస్లిం దేశాల పౌరులు ప్రవేశించకుండా ఆదేశించడం సరికాదని అప్పీల్స్ కోర్టు తీర్పు చెప్పింది. అప్పీల్స్ కోర్టు వెల్లడించిన ఈ తీర్పుపై అమెరికన్ సివిల్ లిబర్టీ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే ట్రంప్ మాత్రం న్యాయస్థానం తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పీల్స్ కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళతానంటూ ట్రంప్ స్పష్టం చేశారు.ముస్లిం దేశాల పౌరుల ప్రవేశంపై డొనాల్డ్ ట్రంప్ విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఫెడరల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేసిన ప్రభుత్వానికి చుక్కెదురైంది. కింది కోర్టు ఇచ్చిన స్టే ఆదేశాలను వెనక్కు తీసుకొని ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని అమెరికా గత శనివారం ఉన్న కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే.. అమెరికా విశ్వవిద్యాలయాల్లో అన్ని కంపెనీలు ఉద్యోగ నియామకాలు జరుపుతుండటంతో స్థానిక యువకుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. దీంతో ట్రంప్‌కు మద్దతుగా వారు ఆందోళనలు చేపడుతున్నారు. రానున్న రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. – బోస్


అతి త్వరలో దినపత్రికగా రానున్న

రాజధాని వార్తలు

పత్రికకు విజయవాడలో డీటీపీ

ఆపరేటర్లు,సబ్ -ఎడిటర్లు,

డిజైనర్లు కావలెను

94406 62699, 96768 44442


# వంశధారలో..అక్రమాల వరద...!

**శ్రీకాకుళం :** వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు ప్రభుత్వమిస్తున్న పరిహారం ఫలహారమవుతోంది. మొదటి నుంచి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల అక్రమాలపై విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. భూముల సేకరణలో లేని ఇళ్లు, మొక్కలు ఉన్నట్టు రికార్డులు తారుమారు చేసి పెద్ద ఎత్తున దోపిడీ చేసిన అధికార గణం.. చివరికి నిర్వాసిత గ్రామాల్లోని యువకులకు ఇస్తున్న యూత్ ప్యాకేజీలమీద కన్నేసింది. ఇప్పటికే దీనికి సంబంధించి ఒక తహశీల్దార్, కొంతమంది అధికారులు సస్పెండ్ అయినా, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అక్రమాలకు అంతులేకుండా పోతోంది. అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ నుంచి వారికి సాయం అందించే వరకూ అంతా పారదర్శకంగా ఉండాలి. అది కొరవడితేనే చిక్కులు మొదలవుతాయి. వందల కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం మరో రూ.30 కోట్లు భరిస్తే సమస్య పరిష్కారమైపోతుందని... ఈ విషయంపై సాగదీయడం అంతసులభం కాదని పలువురు సూచిస్తున్నారు. అనర్హులుగా తేల్చినవారి సంఖ్య 400 నుంచి 500లకు మించి ఉండే అవకాశాలే లేవు. వారిపై ఏదొక సానుకూల నిర్ణయం తీసుకునేలా ప్రజాప్రతి నిధులు, అధికారులు కృషి చేయాలి. ఆ దిశగా అడుగులేసేందుకు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

## అనాథలకు మొండి చేయి

చెక్కుల పంపిణీ వ్యవహారంలో అవకతవకలు జరిగాయనే ఉదేశంతో కొత్తూరు తహశీల్దార్ రామకృష్ణ సస్పెండయ్యారు. ఆయన స్థానంలో బదిలీ చేసిన కె.సావిత్రి బాధ్యతల స్వీకరణలో కొంత జాప్యం చేశారు. ఉన్నతస్థాయి అధికారులు హెచ్చరికలతో ఇటీవలే ఆమె బాధ్యతలు తీసుకున్నారు. కనీసం ఆమెకు సహాయకులుగా సీనియర్లయిన అధికారులకు సంయుక్తంగా బాధ్యతలు అప్పగించి పరిహారం పంపిణీ ప్రక్రియ వేగవంతమయ్యేందుకు కృషి సాగించాలి. 2015 డిసెంబరు 31 నాటికి 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, అబ్బాయి ఎవరికైనా రూ.5 లక్షల వంతున యూత్ ప్యాకేజీ కింద చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఒకే కుటుంబంలో ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉంటే వారి తండ్రికి ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం కింద ఒక ప్యాకేజీ ఇస్తారు. నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల వంతున చెల్లించాలని నిబంధనలు చెబుతున్నాయి. వంశధార నిర్వాసితులకు పరిహారం పంపిణీ క్రమంగా సాగిపోతోంది. దాన్ని మరింత వేగవంతం చేయడానికి చొరవ చూపాలి. చేయాల్సిందల్లా అర్హులైన వారికి పెద్దమనసుతో సహకరించడమే. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకోవడంతో పాటు... శరవేగంతో పంపిణీని పూర్తి చేయడమే. ఆఖరున చేరిన కొత్తూరు మండలం ఇన్నిరామన్నపేటతో సమా మొత్తం నిర్వాసిత గ్రామాలు 20 ఉన్నాయి. వీటిలో హిరమండలనికి చెందినవి 13.వీటిలో సోలిపి, గదపేటలకు పంపిణీ ముగిసింది. భీమవరం, బర్రిపేట, తులగాం, గార్లపాడు, చిన్నసంకిలి, చిన్న కొల్లివలస గ్రామాలకు కూడా పంపిణీ జరుగుతోంది. ఈ ఎనిమిది గ్రామాల్లో 1,679 మందికి చెక్కులు మంజూరైతే.. ఇప్పటి వరకు 1,386 మందికి పంపిణీ పూర్తయింది. మిగిలిన 293 మందికి కూడా ఇచ్చేస్తే.. మిగిలిన లోపాలను సవరించుకోగలిగితే ఆ ఎనిమిది గ్రామాల్లో పంపిణీ పూర్తయిపోయినట్లే..! హిరమండలం మండలంలో ఇక అయిదు గ్రామాలు మిగిలి ఉంటాయి. పెద్దసంకిలి, దుగ్గుపురం, హిరమండలం, కోరాడ, పాడలి గ్రామాలకు ప్రతిపాదనలు కలెక్టరు లక్ష్మీనృసింహంకు చేరాయి. ప్రస్తుతం సంయుక్త కలెక్టరు చక్రధరబాబు వీటిని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే దగ్గుపురంలో 265 మందికి, పెద్దసంకిలిలో 315 మందికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. గ్రామసభల నిర్వహణ పూర్తి చేసుకుని ఆమోదాన్ని పొందారు. కలెక్టరు అనుమతితో పంపిణీ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఎల్.ఎన్.పేట మండలం పెద్దకొల్లివలసలోనూ గ్రామసభను నిర్వహించి 219 మందికి చెక్కులు సిద్ధం చేశారు. ఒకటిరెండు రోజుల్లో పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొత్తూరు మండలంలో మొత్తం ఆరు నిర్వాసిత గ్రామాలకు కేవలం కృష్ణాపురంలోనే చెక్కుల పంపిణీ పూర్తయింది. తహశీల్దారు సస్పెండ్ కావడంతో కొత్తగా సావిత్రిని నియమించారు. ఆమె బాధ్యతలు స్వీకరించి నప్పటికీ.. పూర్తిస్థాయి అవగాహనకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.




శ్రీ కల్కి అందరివారు

ఎం.బేగ్

విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,

లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి

కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు

3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి

అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు

కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో

| హా హా | హూ హూ | హీ హీ |
|---|---|---|
| 1 | 2 | 3 |
| లా ఇలాహ | ఇల్లల్లాహు | మొహమ్మదుర్ రసూలుల్లాహి |

8143307812

ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ.








AQSA PLAY SCHOOL

(Day Care, Nursery, L.K.G. And U.K.G)

D.No. 11-105, Coastal Bank Street,
Ashok Nagar, Kanuru, VIJAYAWADA-520007.
Contact : 0866-2551741, 90590 67501, 78937 73362
E-mail : aqsa.intschool@gmail.com

SAILENT FEATURES

- Nurturing your child's physical, mental, emotional, social and Moral development.
- Provides quality education based on international standards.
- Playway method of teaching
- Enable children to learn Teamwork, social skills, Co-ordination skills, Motor Skills,Language and sharing with others.
- Education through Art and craft
- Story Telling and Rhymes
- Personalised care for every child
- Physical Finer-grass motor development
- Warm caring atmosphere.
- Qualified and well trained teachers
- Encouraging creativity among children
- Variety of toys and learning materials.

Xseed Curriculum

SPECIAL FEATURES
MODERN EDUCATION WITH ISLAMIC VALUES FOR MUSLIM KIDS




Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18